# పదవతరగతి పరీక్షాకేంద్రాలు....
# ఆకస్మికంగా తనిఖీ

-వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



*వరంగల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :* వరంగల్ జిల్లా కేంద్రం లోని పదవ తరగతి పరీక్షల కేంద్రాలను వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆకస్మికంగా..

16 పేజీలో



**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 34

సహర్
ఉ॥ 05 : 03




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 24, మార్చి 2024 — 16 పేజీలు


- అన్ని శాఖల్లో అవినీతి తిమింగలాలే..
- జలగల్లా పీడిస్తున్నారు..
- అధికారుల బరితెగింపు...
- లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిన అధికారులు
- కిందిస్థాయి ఉద్యోగులను బలితీసుకుంటున్న ఉన్నతాధికారులు

2 లో..



# లంచావతారులు

**ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్ :** ఎంత పెద్ద హోదా ఉన్నా..ప్రభుత్వం నెలనెలా రూ.లక్షల్లో వేతనం ఇస్తున్నా అడ్డదారుల్లో వచ్చే సంపాదనపై కొందరు అధికారులు ఆశలు వదులుకోవడం లేదు. కిందిస్థాయి ఉద్యోగులు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని పావులుగా వాడుకుని లంచాలు వసూలు చేయిస్తున్నారు. అలాగే మహిళా ఉద్యోగులు సైతం అవినీతిలో తామేమి తక్కువ కాదన్నట్లుగా అక్రమాలకు పాల్పడుతున్నారు. ఎదుటివారి సామాన్యులైనా దొడ్డిదారి డబ్బుకోసం చేతులు చాస్తున్నారు. అన్ని శాఖల్లో, అన్ని స్థాయిల్లోనూ కొందరు లంచాలను మరిగి చివరకు ఏసీబీ అధికారులకు పట్టుబడుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనేక శాఖల్లో అవినీతిపరులు ఆగడాలు ఎక్కువయ్యాయి. డబ్బు లేనిదే పని చేయమంటూ బల్లకింద చేయి చాపుతున్నారు. చిన్న పనులకు కూడా రూ.వేలు, రూ.లక్షల్లో డబ్బులు డిమాండ్ చేస్తూ సామాన్యులకు వేధిస్తున్నారు. ఒకప్పుడు రెవెన్యూ, రిజిస్ట్రేషన్, పంచాయతీరాజ్ లాంటి శాఖల్లో ఎక్కువగా అవినీతి బెడద ఉండేది. ఇప్పుడు ఈ వ్యాధి అన్ని శాఖలకు పాకింది. తాజా ఉదంతాలను చూస్తే జిల్లా...

2 పేజీలో



# చెప్పాలంటే ...
# భయమేస్తోంది

వసూళ్ళు వాస్తవమే...
కానీ ఎలాచెప్పగలం...
ఆ అధికారి ఇక్కడే ఉంటాడుగా...
నిజం చెప్పాక వేదిస్తే...
అన్నిచోట్ల కలెక్షన్లు చేసారు..
ఉన్నతాధికారుల పేరుచెప్పి...
క్రిందిస్థాయి ఉద్యోగులకు శఠగోపంపెట్టి..
వసూళ్ళ వ్యవహారంలో తగ్గేదేలే లేదన్నట్లుగా..

ఏ ఒక్కరినీ వదలకుండా భారీగానే వెనకేసుకున్నారు...
**మేడారంలో కలెక్షన్ల కలకలం**
బెదిరింపు శాఖలోనూ చర్చలు....
తోతుగా ఆరాతీస్తున్న నిఘావిభాగం

బెదిరింపు శాఖలో కలెక్షన్ల కలకలం ఇటీవలె వార్త దినపత్రికలో "బెదిరించేశాఖ... వసూళ్ళలో కేక" అనే శీర్శికన వచ్చిన కథనం జిల్లా వ్యాప్తంగా తీవ్రచర్చనీయాంశంగా మారిన నేపధ్యంలో ఆ వ్యవహారంపై మేడారంలో ఆరాతీస్తున్న పరిస్ధితి నెలకొంది. ప్రధానశాఖకు చెందిన అధికారి మేడారం

జాతరలో బెల్లం,మద్యం వ్యాపారులు, ఆటోవాలాలు, రైతులు,ఫెర్టిలైజర్ షాపులు,చిరువ్యాపారుల నుండి సొమ్ములు డిమాండ్‌చేసి లక్షల్లో వసూళ్ళుచేసారంటూ వచ్చిన ఆరోపణల నేపధ్యంలో నిఘా విభాగం లోతుగానే

# ఫోన్ ట్యాపింగ్ కేసులో...
# మరో కుదుపు

ప్రణీత్‌తో పాటు మరో ఇద్దరి ప్రమేయం..

పోలీసుల అదుపులో భూపాలపల్లి అదనపు ఎస్పీ భుజంగరావు

ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు ఇంటిలో సోదాలు

16 పేజీలో

ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్ :

# అనుమతిలేని...

- జిల్లాలో విచ్చలవిడిగా బోర్లు
- పట్టించుకోని అధికారులు

# తవ్వకాలు



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :* నీటిని అవసరాలకు మించి వాడు తుండడం.. అనుమతి లేకుండా ఇష్టారీతిన బోర్ల తవ్వకాలు జరపడం వంటివి భవిష్యత్ ప్రమాదాన్ని సూచిస్తున్నప్పటికీ పలువురు నిర్లక్ష్యం వహిస్తున్నారు. నీటి పొదుపును పాటిస్తున్నాం.. నీటి ఎద్దడి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసు కుంటున్నాం, వాల్టాచట్టాన్ని పక్కాగా అమలు చేస్తున్నా మంటూ పాలకులు, అధికారులు ప్రచారం చేస్తున్న ప్పటికీ క్షేత్రస్థాయిలో కని పించడం లేదు. మన జిల్లాలో పలు వురు ఇష్టా రీతిగా బోర్ల తవ్వకాలు జరుపుతున్నారు. ఫలితంగా వాల్టా చట్టం ఉల్లంఘనకు గుర వుతోంది. భూగర్భ జలాలను కాపాడు కోవ డానికి 2002లో నీరు, భూమి, వృక్షాల ప్రత్యేక చట్టాన్ని ఆనాటి ప్రభు త్వాలు అమల్లోకి తీసు కొచ్చాయి.

**-వాల్టాచట్టం ఇలా..:**

నీరు, భూమి, వృక్షాల సంరక్షణకు రూపొందించిన ప్రత్యేక చట్టాన్ని పక్కాగా అమలుచేయాల్సిన అవసరముంది. వాటర్ ల్యాండ్ ట్రీస్ ఆక్ట్(వాల్టా)గా...

2 వివరాలు లో..

16లో..

- **కోట్ల రూపాయల విలువైన భూములపై కన్నేసిన బడావ్యాపారులు**
- **ఖాళీ స్థలం కనిపిస్తే కర్చీఫ్ వేసుడే..**
- **ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకే జై**

## ఓమ్ నమః శివాయా...

# భూం ఫట్!



**బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అండదండలతో ఓరుగల్లు నగరంలోని భూములు హామ్‌ఫట్**

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:* ఓరుగల్లు నగరానికి చెందిన ఓ బడా బట్టల వ్యాపారి ఇంతింతై వటుడింతై అన్న సామెతగా ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ ఎమ్మెల్యేలను మచ్చిక చేసు కోవడం ఆ వ్యాపారికి వెన్నెతో పెట్టిన విద్య, తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా భారతదేశంలోని అనేక రాష్ట్రాల్లో ప్రముఖ బట్టల వ్యాపారిగా చలామణి అవుతున్న వ్యాపారి గతంలో కాంగ్రెస్‌కు సరెండరై అనేక భూ కబ్జాలకు పాల్పడ్డాడు. 2014 నుండి 2018 వరకు ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలోని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలను, మాజీ మంత్రులను తన బుట్టలో వేసుకొని పర్సంటేజీలు ఇస్తూ వస్త్ర వ్యాపార రంగంతో పాటు

# చెప్పాలంటే భయమేస్తోంది

మొదటి పేజీ తరువాయి :

ఆరాతీస్తున్నారని తెలుస్తోంది.

ప్రభాతవార్త/ ములుగుజిల్లాబ్యూరో:

సమ్మక్క సారలమ్మల సాక్షిగానే మేడారంలో జరిగిన అవినీతి భాగోతంపై జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న రచ్చ నేపథ్యంలో ఈ వసూళ్ళకు సంబందించిన అంశంపై నిఘా విభాగం మేడారంలో విచారణ చేస్తోందని తెలుస్తోంది. ఇప్పటికే బెదిరించేశాఖకు చెందిన అధికారి వసూళ్ళ వ్యవహారంపై ఆశాఖ ఉన్నతస్ధాయి అధికారులకు ఓ ప్రాధమిక అంచనాతో కూడిన నివేదిక అందినట్లుగా సమాచారం. అయితే మరింతలోతుగా విచారణ చేసే దిశగా నిఘావిభాగం మేడారంలో అన్నివర్గాలను ఆరాతీస్తున్నారు. వివాదాలకు కేంద్రబిందువుగా పేరున్న అ అధికారి సమ్మక్క సారలమ్మ సాక్షిగా చేసిన అవినీతి అమ్మల ఆగ్రహానికి గురైనట్లుగానే తీవ్రప్రచారానికి నోచుకుంది. ఆ అధికారి వసూళ్ళ వ్యవహారం జగమెరిగిన సత్యమే అయినప్పట్టికీ సదరు అధికారి బెదిరించేశాఖకు అధికారి కావడంతో వాస్తవాన్ని మాట్లాడేందుకు ఎవరూ సాహసం చేసే పరిస్దితి లేకుండా పోయింది. ఈ నేపథ్యంలోనే జనంనాడిని ఆఅధికారి అవినీతివా(డ)డిని వివరిస్తూ వార్తలో వచ్చిన కథనంతో అవును నిజమే అనే విషయాన్ని జనం ఇప్పువిప్పుడే మాట్లాడుకోగలుగుతున్నారు.

**వేదింపులు ఉండవంటే...**

మేడారం జాతరలో బెదిరించేశాఖకు చెందిన అధికారి భారీగా అక్రమవసూళ్ళకు పాల్పడినట్లుగా వస్తున్న ఆరోపణలుపై నోరుమెదపాలంటే తర్వాత వేదింపులు ఉండవనే బరోసా కావలనేది భాదితులు వాదన. ఆ అధికారి ఇక్కడే పనిచేస్తున్న క్రమంలో ఆయన వ్యవహారంపై నోరువిప్పితే తర్వాత తమపై వేదింపులు తప్పకుండా ఉంటాయనే ఆందోళన భాదితుల్లో నెలకొంది. బెదిరించడం అనేది ఆ అధికారి సహజసిద్ధమైన వైఖరి అనేది ప్రచారంలో ఉంది. ఈ నేపథ్యంలో ఆయన అవినీతిదందాపై నిర్భయంగా మాట్లాడాలంటే ఆయన నుండి భవిష్యత్‌లో వేదింపులు ఉండవనే బరోసా ఉండాలని అభిప్రాయపడుతున్నారు. ఎవరైనా క్రిందిస్ధాయి ఉద్యోగులు చిన్న తప్పుచేసినా పూర్తిస్ధాయి విచారణ లేకుండా వారిపై చర్యలు తీసుకునే ఉన్నతస్ధాయి అధికారులు మేడారంలో జరిగిన లక్షల వసూళ్ళపై జనంలో చర్చలుసాగుతున్నా ఇంకా పట్టించుకోకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.

**సిబ్బందిలోనూ లుకలుకలు**

మేడారంలో చాలా కష్టపడిపనిచేసాం అనేపేరుతో ఎక్కడపడితే అక్కడ వసూళ్ళకు పాల్పడిన సదరు అధికారి ఆశాఖలో అందరిపేరును వాడి చివరకు ఆయన ఒక్కడే లాభం పొందడంపై ఆశాఖలోని క్రిందిస్ధాయి ఉద్యోగుల్లోనూ నిరసనలు వ్యక్తమౌతున్నాయట. తమ పేరునుకూడా వాడుకొని ఆ అధికారి కలెక్షన్లు చేయడంపై ఆశాలోనూ లుకలుకలు మొదలైయ్యాయనే సమాచారం. మేడారంజాతరలోఆశాఖలోని క్రిందిస్ధాయి ఉద్యోగులు పడ్డకష్టం నిజంగా వర్ణణాతీతం .వారిసేవలకు విలువకట్టడం సాధ్యం కానిఅంశం. క్రిందిస్ధాయి ఉద్యోగులు చెమగోడ్చి పనిచేస్తూ ఉంటే సదరు అధికారి మాత్రం వసూళ్ళల్లో తలమునకలై ఉండటం, తెలివిగా సిబ్బంది పేరునుకూడా వాడేసుకొని, అందరికీ పంచాలనే పేరుతో అధికారి చక్కగా తన ఇళ్ళు చక్కబెట్టుకోవడంపై నిరసనలు వ్యక్తమౌతున్నాయి. కేవలం ఇద్దరు క్రిందిస్ధాయి ఉద్యోగుల్ని ఈ వసూళ్ళ తంతులలో భాగస్వామ్యం చేసిన అధికారి ఆ ఆఅవినీతి మరకలను అందరికీ అంటించడం విశేషం. దీంతో గుర్రుగా ఉన్న ,మిగతా ఉద్యోగులు అవసరంఅయితే వారే ఆశాఖలోని ఉన్నతాధి కారులకు వాస్తవిక పరిస్దితులను వివరించేందుకు కూడా సిద్ధం అవుదామని ఓ నిర్ణయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది.

**నిఘా విశ్వసనీయతకు పరీక్ష**

అవినీతి పరులు, వివాదాస్పదంగా పనిచేసే అధికారుల పనితీరుపై విమర్శలు ఆరోపణలు ఫిర్యాదులు వచ్చినపుడు వారి వ్యవహారశౌళిపై జనంనాడిని తెలుసుకొని వాస్తవిక పరిస్దితులపై నివేదికలు అందజేసే గురుతరమైన భాద్యతల్లో ఉండే నిఘా విభాగం మేడారం వసూళ్ళపై కూడా విచారణ చేపట్టడంపై ఉత్కంఠ నెలకొంది. దీనిపై విశ్వసనీయతతో కూడిన విచారణ జరగాలని జనంకోరుకుంటున్నారు. మరి నిఘా నిక్కచ్చిగా ఉంటోందా..?లేదా..?అనేది వారు ఇచ్చే నివేదిక ఆ తర్వాత జరిగేపరిణామాల అనంతరమే తెలుస్తోంది.

# అనుమతిలేని తవ్వకాలు

మొదటి పేజీ తరువాయి :

రూపొందించిన చట్టాన్ని పట్టించుకోవడం లేదు. ఈ చట్టం బోరుబావులకు సంబంధించిన అనేక నిబంధనలను తయారుచేసింది. ఎవరైనా సరే బోరు బావి తవ్వుకోవాలంటే ముందుగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి. సర్వే నంబర్ ఆధారంగా రెవెన్యూ సిబ్బంది బోరువేసే ప్రాంతాన్ని పరిశీలిస్తారు. తదుపరి ఆ అప్లికేషన్‌ను భూగర్భ జల వనరుల శాఖకు పంపుతారు. అక్కడి టెక్నికల్ అధికారి సర్వేచేసి ఆ ప్రాంతంలో నీరు పడుతాయని ధ్రువీకరిస్తే అప్పుడు బోరు వేసుకోవడానికి అనుమతినిస్తారు. ఒకవేళ బావిలో నీరు పడకపోతే ఆ బావిని పూర్తిగా పూడ్చివేయాలి. ఇంత పకడ్బంధీగా వాల్టాచట్టం రూపొందించినప్పటికీ పలువురు పట్టించు కోవడం లేదు. ఇంట్లో వేసుకునే బోర్లకు సైతం అను మతి తీసుకోవాల్సి ఉంటుంది.

**-నిబంధనలు గాలికి..:**

పక్కాగా రూపొందించిన వాల్టాచట్టం ఉల్లంఘునకు గురవుతోంది. నిబంధనల ప్రకారం ఒకబోరు తవ్వాలంటే ముందుగా సంబంధిత మండలాల తహసీల్దార్ల వద్ద అనుమతి తీసుకోవాల్సి ఉన్నప్పటికీ పట్టించు కోవడం లేదు. రెవెన్యూ, భూగర్భజలశాఖ అధికారులను సంప్ర దించి అనుమతులు తీసుకున్న తరువాత బోరు తవ్వాల్సి ఉంటున్నప్పటికీ అమలుకావడం లేదు. ఎడాపెడా బోర్లు వేయడం వల్ల వాల్టా ఉల్లంఘనకు గురవుతోంది. పంటపొలాల్లో వేసే బోర్లతోపాటు ఇళ్లలో వేస్తున్న బోర్ల తవ్వకాలకు కచ్చితంగా అనుమతి తీసుకోవాలన్న నిబంధన ఉన్నప్పటికీ ఎక్కడా పాటించడం లేదు. బోరు తవ్వకం కోసం ఒక్క దరఖాస్తు కూడా రాలేదని ఆశాఖల అధికారులు అంటున్నారు. నీళ్ల వాడకం, చెట్లను కాపాడుకోవడానికి తీసుకవచ్చిన చట్టాన్ని నిర్వాహకులు పట్టించుకోవడం లేదు. ఇంతకుముందే సంబంధిత ప్రాంతంలో వందమీటర్ల దూరం వరకు బోర్లువేసి ఉంటే ఆ ప్రాంతంలో మళ్లీ బోర్లు తవ్వడానికి ఎట్టిపరిస్థితుల్లోనూ వీలుండదు. నివాస ప్రాంతాల్లో వేసుకునే బోర్లకుసైతం అనుమతులు తీసుకోవాలి. వాల్టా చట్టాన్ని ఉల్లంఘిస్తే రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. జనగామ జిల్లాలో ప్రస్తుతం సుమారు లక్షకు పైగా బోరులు, బావులున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఎప్పటికప్పుడు బోర్ల తవ్వకాలపై రికార్డులను సరిచూడాల్సి ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికే కర్ణాటక రాష్ట్రంలో నీటి ఎద్దడి ఏర్పడి తీవ్ర ఆందోళన కరమైన పరిస్థితులు ఉన్నాయని, అలాంటి పరిస్థితులు రాకుండా ఉండాలంటే అధికారులు పూర్తిస్థాయిలో తగుచర్యలు తీసుకొని వాల్టాచట్టాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

**-జిల్లాలో పరిస్థితి..:**

జిల్లాలో రెండు రెవెన్యూ డివిజన్లు, 12మండలాలు, 281గ్రామపంచాయతీలు, ఒక మున్సిపాలిటీ ఉన్నాయి. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా గ్రౌండ్ వాటర్ పూర్తిస్థాయిలో తగ్గినట్టుగా అధికారులు ప్రాథమిక అంచనాగా తెలియచేస్తున్నారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలోని పలు ఇండ్లలో మిషన్ భగీరథ ద్వారా వచ్చేనీరు శుభ్రంగా ఉండకపోవడంతో వాటిన వదిలేస్తున్న వైనం కొట్టొస్తున్నట్టు కనిపిస్తుంది. దీనిపై ఇప్పటివరకు అధికారులు చర్యలు చేపట్టకపోవడంపై అధికారుల పనితీరు ఎలా ఉందో తెలుస్తుంది.

**- భూగర్భజలాలను కాపాడుకోవాలి..: ఎం.అశోక్ (భూగర్భ జల శాఖాధికారి)**

వాల్టాచట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యత సంబంధిత మండలాల తహసీల్దార్లదే. ఆయా మండలాల్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం రెవెన్యూ అధికారులు భూగర్భ జలశాఖకు పంపే వాటిని మాత్రమే టెక్నికల్ అంశాల ఆధారంగా పరిశీలిస్తాము. ఇందుకు సంబంధించి రెవన్యూ కార్యాలయాల్లో ప్రత్యేక రికార్డులు ఉండాలి. అంతంత మాత్రంగానే దరఖాస్తులు వస్తున్నాయి. ప్రతీ ఒక్కబోరుబావి తవ్వకానికి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.

## ప్రశాంతంగా జరుగుతున్న
# పదవ తరగతి పరీక్షలు

### - జిల్లా విద్యాశాఖ అధికారి రామ్ కుమార్

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 20 పదవ తరగతి పరీక్షా కేంద్రాలలో పరీక్షలు ప్రశాంతంగా, పకడ్బందిగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. రామ్ కుమార్ తెలియజేశారు. జిల్లావ్యాప్తంగా గణితం పరీక్షకు 3,547 మంది విద్యార్థులకు పరీక్షకు దరఖాస్తు చేసుకోగా 3536 మంది విద్యార్థులు హాజరైనట్లు 11 మంది విద్యార్థులు గైరాజరైనట్లు ఆయన తెలియజేశారు. పోలీసు వారి సహకారంతో ప్రతి పరీక్షా కేంద్రం వద్ద జిల్లా కలెక్టర్ గారి ఆదేశంతో పరీక్ష కేంద్రాలలో పరీక్షలలో విధులు నిర్వర్తించుచున్న వ్యక్తులు ఎవరు సెల్ఫ్‌న్ వాడకుండా నిషేదించి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించినట్లు తెలిపారు. మూడు సెంటర్లను ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి రామ్ కుమార్ 3 పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 2 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 7 పరీక్ష కేంద్రాలను తనిఖి చేసినట్లు వారు తెలిపారు. రాష్ట్ర స్థాయి పరిశీలకులు పి. రాజీవ్ జాయింట్ డైరెక్టర్ సమగ్ర శిక్ష హైదరాబాద్ ఆకస్మిక సందర్శనలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగ్గుళ్ళపల్లి, రేగొండ, టేకుమట్ల, చిట్యాల మండలాల్లోని ఐదు సెంటర్లను సందర్శించి పరీక్షల నిర్వహణ పట్ల, పరీక్ష కేంద్రాలలో కల్పించిన మౌలిక సదుపాయల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారని, వీరి వెంట ఎఎంఒ కే.లక్షణ్ పాల్గొన్నారని డిఇఓ తెలిపారు.

# లంచావతారులు

మొదటి పేజీ తరువాయి :

వైద్యశాఖ, సరస్వతిదేవి నిలయం లాంటి కేయూలో కూడా లంచం కోసం పీక్కుతింటున్న ఘటనలు వెలుగులోకి రావడం ఆందోళన కలిగిస్తోంది. ప్రజలకు రక్షణగా ఉండాల్సిన పోలీస్ అధికారులు, రైతుకు వెన్నుదన్నుగా ఉండాల్సిన వ్యవసాయ శాఖ, రెవెన్యూ, వాణిజ్య పన్నులు, మహానగర పాలక సంస్థలో గత ఐదేళ్లుగా అవినీతి తిమింగలాలు అనిశా వలలో పడుతున్నారు.

**మహిళలు సైతం..**

మహిళా ఉద్యోగులు సైతం అవినీతిలో తామేమి తక్కువ కాదన్నట్లుగా అక్రమాలకు పాల్పడుతున్నారు. తాజాగా మహబూబాబాద్ జిల్లా సబ్‌రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ శుక్రవారం లంచం తీసుకుంటుండా రెడ్‌హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఆమెకు సహకరించిన ఔట్‌సోర్సింగ్ డేటా ఎంట్రీ ఆపరేటర్ ఆలేటి వెంకట్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. అలాగే గత నవంబర్‌లో జనగామ మునిసిపల్ కమిషనర్‌గా పనిచేసిన జంపాల రజిత భవన నిర్మాణ అనుమతుల విషయంలో ఓ బాధితుడి వద్ద రూ.50వేలు లంచం తీసుకుంటూ అనిశాకు చిక్కారు.

**పెరుగుతున్న కేసులు**

వివిధ ప్రభుత్వ శాఖల్లో లంచావతారుల సంఖ్య ఏటా పెరుగుతోంది. అత్యాధునిక సాంకేతికత వచ్చినా..చుట్టూ సీసీ కెమెరాలు , మొబైల్ ఫోన్‌లలో రికార్డింగ్‌లు ఉంటున్నా తగ్గడం లేదు. కిందిస్థాయి సిబ్బంది సాయంతో బాధితల నుంచి డబ్బులు గుంటుతున్నారు. ఇప్పటి వరకు 2020, 2021లో ఏడేసి చొప్పున నమోదు కాగా, 2022లో తొమ్మిది, 2023లో 11, 2024లో నాలుగు కేసులు ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

**వరుస దాడులు..**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనిశా దాడులతో అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు నాలుగు కేసులు నమోదయ్యాయి. ముగ్గురు ఉద్యోగులు లంచం తీసుకుంటుడడగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో తహసీల్దారును పట్టుకున్నారు. తాజాగా మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్ డబ్బులు తీసుకుంటుండగా పట్టుబడ్డారు.

**కొన్ని సంఘటనలు..**

గతంలో జనగామలో రెండు సంఘటనలు చోటు చేసుకున్నాయి. గత నవంబర్‌లో జనగామ మునిసిపల్ కమిషనర్‌గా పనిచేసిన జంపాల రజిత భవన నిర్మాణ అనుమతుల విషయంలో ఓ బాధితుడి వద్ద రూ.50వేలు లంచం తీసుకుంటూ అనిశాకు చిక్కారు. అలాగే జనగామ జిల్లా డీఎంహెచ్‌వో ప్రశాంత్‌తో పాటు జూనియర్ అసిస్టెంట్ అజార్‌లు స్రవంతి అనే మహిళ వద్ద రూ.50వేలు లంచం తీసుకుంటూ అనిశాకు చిక్కారు.

ఇటీవల కాకతీయ యూనివర్సిటీలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎస్.కిష్టయ్య పాతబిల్లులు ఆమోదించడానికి పాల వ్యాపారి రాజేందర్ నుంచి రూ.50వేలు లంచం తీపుకుంటే అనిశాకు చిక్కారు.

గతంలో సంగెం మండలం తహసీల్దారు రూ.40వేలు లంచం తీపుకుంటూ చిక్కారు, ఒక వ్యక్తి భూమి తన చెల్లెలి పేరిట గిఫ్ట్‌డీడ్ చేయడానికి నగదు డిమాండ్ చేసి చివరకు జైలుపాలయ్యారు.

**'జ్వాల' పోరాటం**

అవినీతి వ్యతిరేకంగా ఆరేపల్లి గ్రామానికి చెందిన జ్వాల స్వచ్ఛంద సంస్థ కొన్నేళ్లుగా పోరాడుతోంది. దీని వ్యవస్థాపకుడు సుంకరి ప్రశాంత్ అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవమైన డిసెంబర్ 9న ఈ సంస్థ వారు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. అక్రమార్కులను అనిశాకు ధైర్యంగా పట్టించిన వారిని ఈ సంస్థ ఘనంగా సన్మానిస్తోంది.

**ఐదేళ్ల జైలు శిక్ష..**

లంచం తీసుకోవడమే కాదు..ఇవ్వడమూ నేరమే. ఏదైనా కార్యాలయంలో ఒకరు అధికారికో, ప్రజాప్రతినిధికో లంచం ఇస్తున్నారని తెలిసినా అవినీతి నిరోదక అధికారులకు ఫిర్యాదు చేయొచ్చు. అప్పుడు వాళ్లిద్దరినీ పట్టుకుంటారు. ఈ కేసులో నిందితులకు ఏడేళ్ల జైలు శిక్ష ఉంటుంది. పైగా అనిశా అధికారిని పట్టుకున్నాక బాధితుడు వెళ్లిన పని కూడా వెంటనే పూర్తి చేస్తారు.

**వరంగల్ అనిశా కోర్టులో తొలి కేసు..**

గతంలో అనిశా కేసుల్లో నిందితులను హైదరాబాద్‌లోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచేవారు. ఇటీవల ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏర్పాటు చేసిన ఏసీబీ కోర్టులో తొలి కేసుగా మహబూబాబాద్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో పట్టుకున్న ఇద్దరు నిందితులను ప్రవేశపెట్టారు. ఇప్పటి నుంచి ఉమ్మడి జిల్లాలో నమోదైన అనిశా కేసుల నిందితులను ఇక్కడి కోర్డులోనే ప్రవేశపెడుతారు.

# ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలు

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 23 ప్రభాతవార్త

భగత్‌సింగ్ 93వ వర్ధంతి వేడుకలను నారాయణపురంలో సిపిఐ మండల కమిటీ ఆద్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ ఆద్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు అంజయ్య, పల్లె మల్లారెడ్డి, కొండూరు వెంకటేశం, ముత్యాల అంజయ్య, గడ్డం యాదగిరి, పందుల యాదగిరి, బీమనపల్లి గాలయ్య, ఈద మల్లయ్య, సింగపంగ రమేష్, చిలువేరు రమేష్, పల్లె రాములుపాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై ఎస్పీ గుర్రు

- దాడులకు పూనుకున్న పోలీసులు
- ఎత్తులకు పైఎత్తులు వేస్తున్న ఇసుకాసురులు.
- నియంత్రణ కోసం పోలీసులు కసరత్తు





చిట్యాల, మార్చి 23, ప్రభాతవార్తజయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలో అక్రమ ఇసుక రవాణా దినదినం పెట్రేగిపోతుంది. అక్రమ ఇసుక రవాణా పై పోలీసులు చేస్తున్న ప్రయత్నాలు విఫలమవుతున్నాయని ప్రజలు చెప్పకనే చెబుతున్నారు. అక్రమ ఇసుక రవాణాపై ఉన్నత స్థాయి పోలీస్ అధికారులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తుంది. అర్ధరాత్రి వేళల్లో కొనసాగుతున్న అక్రమ ఇసుక రవాణాలను అడ్డుకోవడం కోసం పోలీసులు చేస్తున్న ప్రయత్యాలకు భిన్నంగా అక్రమ ఇసుక రవాణా వ్యాపారస్తులు పై ఎత్తులు వేసి నిరంతరంగా ఇసుక రవాణాలను కొనసాగిస్తూనే ఉన్నారు. అయితే ఇసుక కోసం జిల్లా స్థాయి అధికారుల నుండి మండల స్థాయి అధికారుల వరకు ఎవరు ఎలాంటి అనుమతులు ఇవ్వడం లేదనే సమాచారం జిల్లా వ్యాప్తంగా ఉంది. మండలంలోని కాల్వపల్లి గ్రామ శివారు మానేరు వాగు, గర్మిళపల్లి, వెంచరామి శివారు మానేరు వాగు లు అక్రమ ఇసుక రవాణాలకు అండగా మారాయి. మండలంలోనినవా బు ేఎ ట గ్రామశావారు చాలిఎ ాగు అక్ర ామా ర్కు లకు కల్ప తరువుగా మారాయి. భారీ వా హ నాలు, ట్రాక్టర్లు కలిగిన యజ మా నులు నిత్యం అక్రమ రవాణా నిత్యం కొనసాగిస్తూనే ఉన్నారు. విక్రమార్కుల ప్రయత్నాలు అడ్డుకునీ ప్ర యత్నంలో అధికారులు పూర్తిస్థాయిలో వి ఫలమవుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే అధికారుల కనుసైగల్లోనే అక్రమ వ్యాపారం మూడు ట్రాక్టర్లు, ఆరు టిప్పర్లుగా మారాయనే ఆరోపణలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకొని అక్రమ వ్యాపారాన్ని అడ్డుకునేందుకు వాగుల శివారులో గోతులు తీసిన సంఘటనలు సైతం ఉన్నాయి. విషయం తెలుసుకున్న అక్రమార్కులు ప్రత్యామ్నాయ దారులను ఎంచుకొని అక్రమ ఇసుక వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల గతంలో ఇక్కడ పనిచేసిన పోలీసులు ఒకే రోజు మకుమ్మడిగా దాడులు జరిపి 11 ట్రాక్టర్లను, రెండు ఇసుక టిప్పర్లను పట్టుకొని కేసులు నమోదు చేశారు. పోలీసులు అక్రమ వ్యాపారాన్ని అడ్డుకునేందుకు విశ్వప్రయత్నాలు చేసినా వ్యాపారం నిత్యం కొనసాగుతుండడం పోలీసులకు సంఘటనగా మారింది. అయితే అక్రమ ఇసుక వ్యాపారాన్ని జిల్లా స్థాయి అధికారులు పోలీసులకే టార్గెట్ పెట్టకుండా ఫారెస్ట్, మైనింగ్, రెవిన్యూ అధికారులను సైతం భాధ్యులను చేసి బాద్యతలు అప్పగించాల్సిన అవసరం ఉందని పలువురు భావిస్తున్నారు. అక్రమ ఇసుక వ్యాపారాన్ని అడ్డుకునేందుకు సవాల్ గా తీసుకుంటామని అక్రమ వ్యాపారం పై జిల్లా ఎస్పీ తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ మలేష్ యాదవ్, ఎస్ఐ శ్రావణ్ కుమారులు ఇసుక అక్రమ రవాణా పై ప్రత్యేక దృష్టి సారించి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ తో పాటు, మండలంలోని గిద్ద ముత్తారం తండా, గోపాలపురం, దూత్‌పల్లి గ్రామాలలో దాడులు జరిపి సుమారు 10 టిప్పర్ల అక్రమ డంపులను సీజ్ చేశారు. అక్రమ ఇసుక వ్యాపారానికి కల్పతరువుగా మారిన చిట్యాల, టేకుమట్ల, మండలాలలోనీ మానేరు, చలివాగుల నుండి అర్ధరాత్రిలో జరుగుతున్న అక్రమ వ్యాపారాన్ని అరికట్టే రా..లేదా అనే అనుమానాలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. పోలీసులు ఆలోచనలకు పైఎతులుగా అక్రమ వ్యాపారస్తులు స్కెచ్‌లు గీస్తూ వ్యాపారాలను కొనసాగిస్తామని సవాల్ విసురుతున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

ఏటూర్‌నాగారం, మార్చి 23, ప్రభాతవార్త:

ఏటూర్‌నాగారం చెక్ పోస్టు వద్ద టాటా ఇండికా కారులో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని విశ్వసనీయ సమాచారం మేరకు స్థానిక ఎక్సైజ్ సిఐ రామకృష్ణ సిబ్బందితో శనివారం పట్టుకున్నారు. లోక్ ఎన్నికల ఎన్నికల దృష్ట్యా వాహనాలు తనిఖీ చేస్తున్న నేపథ్యంలో టాటా ఇండికా కారులో కొండా మహేందర్, ముక్కెర రవళి అనే వ్యక్తులు తమ కారులో 20 బీర్ కాటన్‌లు, మరియు మద్యం సుమారు రూ. 68700 విలువగల మద్యాన్ని తరలిస్తుండగా పట్టుబడ్డారని సీఐ తెలిపారు. వీరి పై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరరైనా నిబంధనలు అతిక్రమించి అక్రమ మద్యం, గుడుంబా, గంజాయి రవాణా చేసినా మరియు అమ్మినా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని సీఐ



రాహకృష్ణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సంధీప్, కానిస్టేబుల్స్ తిరుపతి, నవీన్, నాగరాజు, వీరన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## పాముకాటుతో వ్యక్తి మృతి

పర్వతగిరి, మార్చి 23, ప్రభాతవార్త

పాముకాటుతో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని చింత నెక్కొండ గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన అక్కల మల్లయ్య(52) సంవత్స రాలు 18న తన వ్యవసాయ భూమిలో మొక్కజొన్న పంటలకు నీరు పెడుతున్న క్రమంలో పాము కాటు వేసిందన్నారు. చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తరళించగా శనివారం మధ్యాహ్నాం మృతిచెందాడు. మృతుని భార్య అక్కల మణెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ నిమిత్తం పోస్టుమార్టంకు తరళించారు.



## గుడుంబా తరళిస్తున్న మహిళ అరెస్టు

పర్వతగిరి, మార్చి 23, ప్రభాతవార్త

గుడుంబా తరళిస్తున్న మహిళను మండల కేంద్రంలో అదుపులో తీసుకున్నట్లు ఎస్ఐ వెంకన్న తెలిపారు. నెక్కొండ మండలం మహబూబ్‌నాయక్‌తండాకు చెందిన బానోతు శ్రీలత గుడుంబా విక్రయించేందుకు వెళుతుండగా అనుమానంతో తనిఖీ చేయగా ఎనిమిది లీటర్ల గుడుంబా లభ్యమైనట్లు తెలిపారు. గుడుంబాను స్వాధీనం చేసుకొని ఆమెను అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఇక ముందు కూడా గుడుంబా తయారిచేసిన, అమ్మకాలు చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

### రూ.80వేల ఆస్తినష్టం

రఘునాథపల్లి, మార్చి23 ప్రభాతవార్త :

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని ఖిలాషాపురంలో చోటుచేసుకుంది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికిచెందిన బండి శంకర్-పద్మ గ్రామంలోని ఓ కిరాయి ఇంట్లో ఉంటూ జీవనం సాగిస్తున్నారు. ఇదే క్రమంలో శనివారం పద్మ ఇంట్లో పనులు చేస్తుండగా ఒక్కసారిగా షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. దీంతో నిత్యావసర సరుకులతోపాటు ఇతర వస్తువులు కాలిబూడిదయ్యాయి. ఈఘటనలో ఎవరికి ప్రాణహాని జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈసందర్భంగా బాదితుడు శంకర్ మాట్లాడుతూ షార్ట్‌సర్క్యూట్‌తో సుమారు రూ. 80వేల ఆస్తినష్టం జరిగిందని, తనను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

## గొలుసు దుకాణాలపై దాడులు

నూతనకల్(మద్దిరాల),23మార్చి,ప్రభాతవార్త:

మండల పరిధిలోని గోరంట్ల గ్రామంలో శనివారం ఎస్ఐ మద ృనా యుడు ఆధ్వర్యంలో గొలుసు ద ుకాణాలపై దాడులు నిర్వహిం చా రు.ఈ సందర్భంగా ఎస్ఐ మా టా ్లడుతూ గ్రామానికి చెందిన పేరబోయిన వెంకటమ్మనుండి 5 లీటర్ల సారాయి ఆమంచి మహేష్ వద్ద రెండు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో పోలీస్‌లు పాల్గొన్నారు.

# అనుమానస్పద స్థితిలో వివాహిత హత్య

దుగ్గొండి, మార్చి 23, ప్రభాతవార్త

అనుమానస్పద స్థితిలో వివాహిత మహిళ హత్యగివించబడిన సంఘటన దుగ్గొండి మండలంలోని మైసంపల్లిలో శనివారం సాయంత్రం జరిగింది. గ్రామస్తులు పోలీసుల కథనం ప్రకారం ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలోని జంగాలపల్లి ఆకునూరి రమ-రవి దంపతుల కుమార్తె సుప్రియ(28) దుగ్గొండి మండలంలోని మైసంపల్లి గ్రామంలోని ఎంగల సారయ్య సుభద్ర కుమారుడు కిరణ్‌తో 2016లో వివాహం జరిగింది. సుప్రియకు ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. సుప్రియ భర్త కిరణ్ సెల్‌సెంటర్‌లో ప్రైవేటు ఉద్యోగం చేస్తాడు. శనివారం భర్త ఉద్యోగానికి వెళ్లాడు. పిల్లలు ఇద్దరు నల్లబెల్లి ప్రైవేటు పాఠశాలకు వెళ్లారు. సుప్రియ ఇంటిలో ఒకరే ఉన్నారు. బడికి పోయిన పిల్లలు సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా సుప్రియ ఇంట్లో చనిపోయి ఉంది. ఎంత పిలిచిన పలకక పోవడంతో పిల్లలు కేకలు వేయగా గ్రామస్తులు వచ్చి చూడగా సుప్రియ విగత జీవిగా మంచంపై పడిఉంది. దీంతో గ్రామస్తులు పోలీసులకు సమచారం ఇచ్చారు. సుప్రియ మొకంపై శరీరంపై కాట్లు ఉన్నాయి. గుర్తు తెలియని వ్యక్తి సుప్రియను కొట్టి చంపినట్లు తెలుస్తోంది. సుప్రియ శరీరంపై ఉన్న బంగారు ఆబరణాలు మంగళసూత్రం, చెవికమ్మలు పట్టుకెళ్లారు. ఇంట్లో బీరువాను పగలకొట్టినట్లు దీంతో చోరికి వచ్చిన వ్యక్తితో సుప్రియ గొడవ పడటంతోనే సుప్రియను కొట్టి దిండుతో మెడపై ఉంచి చంపినట్లు తెలుస్తోంది. సంఘటన స్థలానికి ఏసీపీ కిరణ్‌కుమార్, సిఐ రాజగోపాల్, ఎస్ఐ పరమేష్‌లు చేరుకొని డాగ్ స్కాడ్‌తో విచారణ చేపట్టారు.





కాటారం వార్త
కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

# బాధితులకు అండగా న్యాయసేవాధికార సంస్థ

- న్యాయ సహాయం కావాలనుకునేవారు నేరుగా సంప్రదించవచ్చు
- జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జయరాం రెడ్డి



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి
ఎస్సి ఎస్టీ వర్గాలకు చెందిన వారు, మహిళలు, చిన్న పిల్లలు, వయోవృద్ధులు,ఆర్థికంగా వెనుకబడిన వారు ఎవరైన ఉచిత న్యాయ సహాయాన్ని పొందాలనుకుంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థను నేరుగా సంప్రదించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జయరాం రెడ్డి అన్నారు. న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక చైతన్య డిగ్రీ అండ్ పీజీ మహిళా కాలేజీలో శనివారం న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన జడ్జి మాట్లాడుతూ.. యువతీ, యువకులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎటువంటి తగాదాలకు పోకుండా అందరూ రాజీ మార్గంలో సాగాలని ప్రశాంతంగా జీవించాలని జడ్జి సూచించారు. అనివార్య కారణాలవల్ల ఎవరికైన సమస్య వచ్చినట్లైతే న్యాయసేవాధికార సంస్థ తమకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కళాశాల అధ్యాపకులు విద్యార్థినులు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శుభానంద ముక్తీశ్వర కళ్యాణం

కాళేశ్వరం, మార్చి 23, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారి దేవాలయంలో శనివారం పదహారవ పండుగ సందర్భంగా శ్రీ శుభానంద ముక్తీశ్వర కళ్యాణ మహోత్సవం ఆలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు పండితులు మరియు గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

చిట్యాల, మార్చి 23, ప్రభాతవార్త
మండలంలోని కాల్వపల్లి మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. రేగొండ మండలం లింగాల గ్రామానికి చెందిన డ్రైవర్ జలుగురి చిరంజీవి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా తరలిస్తుండగా జడల్‌పేట గ్రామం వద్ద పట్టుకుని ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. డ్రైవర్ తో పాటు ఓనర్ రాదండి కుమారస్వామిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. దాడుల్లో కానిస్టేబుల్ యాకయ్య పాల్గొన్నారు.

## ఇసుక డంపులపై పోలీసుల దాడులు

- మూడు గ్రామాల్లో దాడులు
- ఇసుక డంపుల సీజ్

చిట్యాల, మార్చి 23, ప్రభాతవార్త



ఇసుక అక్రమ వ్యాపారస్తులు నిలువచేసిన ఇసుక డంపులపై ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం దాడులు నిర్వహించారు. గ్రామాలలో అక్రమ వ్యాపారస్తులు ఇసుకను అక్రమంగా డంపులు చేశారనే సమాచారం మేరకు ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంగా మండలంలోని గిద్దెముత్తారం తండా, గోపాలపురం, దూత్‌పల్లి గ్రామాలపై రెవెన్యూ అధికారులతో కలిసి దాడులు నిర్వహించి మూడు గ్రామాలలో అక్రమంగా నిల్వచేసిన ఇసుక డంపులను సీజ్ చేసినట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. అక్రమంగా ఇసుక తరలించిన, నిలువ చేసిన కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ శ్రావణ్ కుమార్ హెచ్చరించారు. దాడుల్లో ఆర్ఐ రాజు, కానిస్టేబుల్ సిద్ధార్థ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కాటారం సిఐ నాగార్జున రావు

మహాముత్తారం, మార్చి 23, ప్రభాతవార్త
మహాముత్తారం మండలంలోని పోలింగ్ కేంద్రాలను కాటారం సీఐ నాగార్జున రావు శనివారం సందర్శించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకుగాను ముందస్తుగా పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడి పరిస్థితులను ఆరా తీశారు. వారివెంట మహాముత్తారం(అడవి ముత్తారం) ఎస్సై మహేందర్ కుమార్ యాదవ్, సిఆర్పిఎఫ్ జవాన్లు, సివిల్ పోలీసులు ఉన్నారు.



## సమిష్టి కృషితో సహకార సంఘాన్ని అభివృద్ధి చేసుకుందాం

- పిఎసిఎస్ చైర్మన్ సోమ శాంతకుమార్

మహాముత్తారం, మార్చి 23, ప్రభాతవార్త



మహాముత్తారం మండల కేంద్రంలో శనివారం సహకార సంఘం సర్వసభ్య సమావేశాన్ని చైర్మన్ సోమ శాంత కుమార్ పాల్గొని మాట్లాడారు. సమిష్టి కృషితో సహకార సంఘం బలోపేతానికి కృషి చేస్తూ సంఘాన్ని అభివృద్ధి పథంలో నడుపుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్, సింగిల్‌విండక్ష డైరెక్టర్లు, సొసైటీ సీఈవో మార్క శ్రీధర్, సొసైటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థిని

నెక్కొండ, మార్చి 23, ప్రభాతవార్త



జాతీయ స్థాయి పోటీలకు స్థానిక గురుకులంలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని పలకల మనిచందన బేస్‌బాల్ కాంపిటీషన్కు ఎంపిక కాబడి పలువురి ప్రశంసలు పొందింది. ఈ నెల 23 నుండి 26 మార్చి వరకు పంజాబ్ రాష్ట్రంలో జరుగుతున్న బేస్‌బాల్ పోటీలలో పాల్గొని జిల్లా స్థాయి, రీజనల్‌స్థాయి, రాష్ట్ర స్థాయి పోటీల్లో మంచి ప్రతిభను కనబరిచి మెమెంటోలు సర్టిఫికెట్లు అవార్డులు పొందింది. ఈ అమ్మాయి విజయం వెనుక పీఈటీ కమలకుమారి ట్రైనింగ్ ప్రశంసనీయమైనదని ప్రిన్సిపాల్ చింత రవీందర్ పేర్కొన్నారు. మనిచందన విజయం పట్ల హెడ్‌మాస్టర్ రజిత, పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## ట్రెజరి ఉద్యోగులకు ఘన సన్మానం

నర్సంపేట, మార్చి 23, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలోని ట్రెజరి శాఖ ఉద్యోగులకు పలువురు ఉద్యోగులు ఘన సన్మానం నిర్వహించారు. 2023-2024 ఆర్థిక సంవత్సరానికి గాను నర్సంపేట ఎస్టీవో పరిధిలో సకాలంలో పెన్షన్లు అందడం, జీతాలు రావడంతో ఇందుకు ట్రెజరి ఉద్యోగుల కృషి అని పలువురు పేర్కొన్నారు. ఈ మేరకు ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ట్రెజరి ఏపీవో బెజ్జితో పాటు సీనియర్ అకౌంటెంట్లు కృష్ణప్రసాద్, అనూష, విష్ణు, భువనేశ్వర్‌లను శాలువా కప్పి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ట్రెజరి శాఖ ఉద్యోగుల పనితీరు పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. వివిధ సంఘాల బాధ్యులు శాన ఉమమహేశ్వర్, ఈశ్వరమూర్తి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన పిఏసీఎస్ చైర్మన్ శాంతకుమార్

మహాముత్తారం, మార్చి 23, ప్రభాతవార్త



మహాముత్తారం (అడవి ముత్తారం) ఎస్సై గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన మహేందర్ కుమార్ యాదవ్ ను శనివారం పిఏసిఎస్ చైర్మన్ సోమ శాంత కుమార్ మర్యాద పూర్వకంగా కలుసుకొని శాలువతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో అయన వెంట పిఏసిఎస్ డైరెక్టర్‌లు లింగమళ్ళ రాజయ్య, సమ్మక్క, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కలవచర్ల రాజు, మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ రాధారావు స్వామి, మాజీ సర్పంచ్ నవీన్ గౌడ్, నాయకులు వెంకటయ్య, రూప నాయక్ తదితరులు ఉన్నారు.

## ఎంజీఎం పాఠశాలలో ముందస్తు హోళీ సంబురాలు

గణపురం, మార్చి 23, ప్రభాతవార్త
మండలంలోని చెల్పూరు ఎంజీఎం పాఠశాలలో ముందస్తు హోళీ వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ హోళీ పండుగ దేశ ప్రజలు ప్రతి ఏటా ఫాల్గుణ మాసంలో పౌర్ణమి రోజు జరుపుకుంటారని హోళీ అనగా అగ్ని లేదా అగ్నితో పునీతమైనదని, ఈ రోజు రంగులు, పూలు చల్లుకోవడం ద్వారా ప్రేమ, సౌభాగ్యాలు వెల్లివిరిస్తాయని, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా హోళికి ముందు రోజు కాముని దహనం పేరుతో చలిమంటలు వేయడం ఆనవాయితీ అని, సుఖం, దుఃఖం, సంతోషం, విచారం వీటన్నిటి మేలు కలయికే మన ఈ రంగుల జీవితం అని తెలియజేశారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ: పదో తరగతి వార్షిక పరీక్షా కేంద్రాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ శనివారం తనిఖీ చేశారు. హనుమకొండ జిల్లా కాజీపేట దర్గాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి వార్షిక పరీక్ష కేంద్రాన్ని అదేవిధంగా కాజీపేట సోమిడిలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లను గురించి పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, ప్రధానోపాధ్యాయులకు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్షలకు హాజరైన విద్యార్థుల సంఖ్యను అడిగి



తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ బావ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.




## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-మున్సిపల్ కమిషనర్ నర్సింహా**

పరకాల, మార్చి 23, ప్రభాతవార్త



తమ తమ ఇండ్లలోని చెత్తాచెదారాన్ని అక్కరకురాని వస్తువులను కొందరు మురుగు కాలువలలో వేయడం వలన చెత్తాచెదారం పేరుకుపోయి మురుగునీరు నిలువ ఉండడం వలన దోమలు పుట్టుకొచ్చి ప్రజలకు హాని చేకూర్చుతోందని మున్సిపల్ కమిషనర్ నర్సింహ అన్నారు. శనివారం పట్టణంలోని 2వ వార్డులో కౌన్సిలర్ ఒంటేరు సారయ్యతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మురుగు కాల్వలలో ఉన్న చెత్త చెదారాన్ని పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించే శానిటేషన్ సిబ్బంది పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం స్వచ్ఛతతో కూడిన పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరమని చెప్పారు. ఆ మేరకు సంబంధిత మున్సిపల్ సిబ్బంది ప్రజలకు మెరుగైన పారిశుధ్యం కల్పించే దిశగా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ గంజీ వెంకట్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటరుగా నమోదు చేసుకోండి: జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి

ప్రభాతవార్త-బాలసముద్రం:




18సం.లు నిండిన ప్రతి విద్యార్థిని ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి అన్నారు. సాధారణ లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో స్వీప్-2024(సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రల్ పార్టిసిపేషన్) కార్యక్రమంలో భాగంగా శనివారం వరంగల్‌లోని ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ కళాశాలలోని కళావేదిక హాల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శోభారాణి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో నోడల్ అధికారి మాట్లాడుతూ ఓటు హక్కు ద్వారా మాత్రమే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని, 01 ఏప్రిల్ 2024లోగా 18సం.లు నిండిన విద్యార్థినులు ఎపిక్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని, కేవలం ఓటు మాత్రమే వేయడమే కాకుండా కుటుంబ సభ్యులు బంధువులు ఓటు వేసే విధంగా వారిలో చైతన్యం తేవాలని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిఆర్‌ఓ. కోలా రాజేష్ కుమార్‌గౌడ్, లెక్చరర్లు మాలతి, కృష్ణవేణి, అనురాధ, విజయ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్, రాజ్‌గురు సుఖదేవ్‌లను స్ఫూర్తిగా తీసుకోవాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



భగత్ సింగ్, రాజ్‌గురు సుఖదేవ్‌ల స్ఫూర్తితో నేటి రాజకీయాల్లోకి యువత సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. హనుమకొండ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుగుదేవ్ వర్ధంతి సిపిఐ జిల్లా కార్యాలయంలో వారి చిత్రపటానికి సీపీఐ సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఈ దేశానికి స్వతంత్రం రావాలని యువతను ఐక్యతపరిచి స్వాతంత్ర ఉద్యోమంలో భగత్‌సింగ్ రాజ్‌గురు సుఖదేవ్ ఉరికంభం ఎక్కే వరకు అంకితభావంతో కృషి చేశారని, ఆ మహనీయులను స్ఫూర్తిని తీసుకొని నేటి విద్యార్థులు యువకులు, సామాజిక దృష్టితో రాజకీయాల్లోకి రావాలని అన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం అనేక రంగాలను జాతీయం చేస్తే నేడు బ్యాంకులు, ఎల్ఐసి, రవాణా, రక్షణ రంగం, విమాన, రైల్వే, పరిశ్రమలు తదితర అనేక రంగాలను బిజెపి ప్రభుత్వం ధ్వంసం చేస్తూ నిర్వీర్యం చేస్తున్నదన్నారు. కార్పొరేట్ రంగాలకు కొమ్ముకాస్తూ లక్షల కోట్ల రూపాయలను రాయితీలిస్తూ పేద ప్రజల సంక్షేమాన్ని మరిచి, ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైనా కూడా కేంద్రం పెడచెవిన పెట్టిందన్నారు. భారత రాజ్యాంగంపై లౌకిక వ్యవస్థపై ప్రజాస్వామ్య వ్యవస్థపై... దేశవ్యాప్తంగా దళితులపై ముస్లిం, మైనార్టీలపై ఆదివాసులపై దాడులు జరుగుతున్నా అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి సిరిబోయిన కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, కర్రె లక్ష్మణ్, బాషబోయిన సంతోష్, ఏశబోయిన శ్రీనివాస్, ఊట్కూరి ప్రణీత్‌గౌడ్, కొట్టె వెంకటేష్, రవితేజ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తిచేయాలి

**-బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే**

వరంగల్ కార్పొరేషన్, మార్చి 23 ప్రభాతవార్త :



నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని జీడబ్ల్యు ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా పోతన నగర్‌లో నిర్మించిన ల్యాండ్రో మార్ట్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కమిషనర్‌కు స్మార్ట్ సిటీ ప్రతినిధులు మార్ట్‌లో ఉన్న మిషన్‌ల పనితీరు ప్రక్రియతోపాటు యంత్రాల కమిషనింగ్‌ను తెలియచేశారు. అనంతరం నిర్వహణ విధానాన్ని గురించి అడిగి తెలుసుకొన్న కమిషనర్ మాట్లాడుతూ ల్యాండ్రో మార్ట్‌ను బీసీవెల్ఫేర్ వారికి నిర్వహణకోసం అప్పగించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం భద్రకాళి బండ్‌పై క్షేత్రస్థాయిలో పర్యటించి గతంలో వరదలు వచ్చిన క్రమంలో కట్టతెగిన ప్రాంతాన్ని పరిశీలించి ఇక్కడ వాల్స్ నిర్మించే అవకాశాన్ని పరిశీలించాలని, బండ్‌పై సుందరీకరణ, అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. అక్కడినుంచి ఆరేపల్లి సమీపంలో గల గ్రాండ్ ఎంట్రన్స్ నిర్మాణ, రోడ్ విస్తరణ నులు జరిగిన తరునంలో పనులు జరిగిన ఏరియాలో కొలతలు పరిశీలించారు. ఇక్కడే స్ట్రాం వాటర్ డ్రైన్ పైపులు ఏర్పాటు చేసిన దృష్ట్యా అట్టి ప్రాంతాన్ని పరిశీలించారు. నిర్మితమైన రోడ్ కోర్ తీసి పరిశీలించి సమగ్ర సమాచారం తనకు అందచేయాలని, ఇట్టిపనులను జూన్‌లోగా పూర్తి చేయాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో బల్దియా ఎస్సీ ప్రవీణ్‌చంద్ర, ఈఈ సంజయ్‌కుమార్, స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఒలేటి, డీఈలు రవికుమార్, రవికిరణ్, ఏఈ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నాల్గవ రోజు పది పరీక్ష..: డీఈవో

వరంగల్ కలెక్టరేట్, మార్చి 23 ప్రభాతవార్త :

వరంగల్ జిల్లాలో పదవ తరగతి పబ్లిక్‌పరీక్షలు ప్రారంభమై నేటికి నాలుగు రోజులు కాగా ఎలాంటి అడ్డంకులు లేకుండా ప్రశాంతంగా నాల్గవ రోజు నిర్వహించడం జరిగిందని డీఈవో డి.వాసంతి తెలిపారు. జిల్లావ్యాప్తంగా 50పరీక్షా కేంద్రాలకు వివిధ తనిఖీ బృందాలను కూడా ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించడం జరిగిందని, శనివారం జిల్లాకేంద్రంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య రెండు పరీక్ష కేంద్రాలను, జిల్లా పదవ తరగతి పరీక్షల అబ్జర్వర్ విజయలక్ష్మీ బాయ్ నాలుగు పరీక్ష కేంద్రాలను, డీఈవో వాసంతి నాలుగు పరీక్షా కేంద్రాలను సందర్శించినట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని మండలపరిధిలో 26పరీక్షా కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఎంఈవో లో 14పరీక్షా కేంద్రాలను తనిఖీచేయడం జరిగిందన్నారు. శనివారం 945మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 942మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా ప్రైవేటు 22మంది విద్యార్థులకు గాను 19మంది విద్యార్థులు హాజరు కాగా, ముగ్గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఈవో వాసంతి తెలిపారు.

## వరంగల్ టూ డిపోలో ఆర్టీసీ కార్మికులకు మజ్జిగ వితరణ

ప్రభాతవార్త-బాలసముద్రం:



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.సజ్జనార్ ఆదేశాల మేరకు శనివారం వరంగల్ టూ డిపోలో ఆర్టీసీ కార్మికులకు వేసవికాలం దృష్ట్యా డిపో మేనేజర్ డి. సురేష్ మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వేసవికాలంలో ఉద్యోగులు ఎండ నుండి ఉపశమనం పొందడానికి మజ్జిగ ప్యాకెట్లు ఉపయోగపడతాయని కార్మికులకు వేసవికాలం అంతా పంపిణీ చేయడం జరుగుతుందని డిపో మేనేజర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిపో మేనేజర్ జ్యోత్స్నా, ఎంఎఫ్ అమల, ఎస్‌టిఐడిపి కుమార్, సెక్యూరిటీ హెడ్ ప్రభాకర్, ఏడీసీలు, కంట్రోలర్లు, గ్యారేజీ సిబ్బంది, ఆఫీస్ సిబ్బంది మరియు కార్మికులు పాల్గొన్నారు.

## విద్యాద్ఘాతంతో వ్యక్తి మృతి

పర్వతగిరి, మార్చి 23, ప్రభాతవార్త



ప్రమాద వశాత్తు విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని ముంజల కుంటతండలో శనివారం చోటుచేసుకుంది. రమావత్ వెంకన్న(35) అనే వ్యక్తి తన కొత్త ఇంటి అవసరాల నిమిత్తం కరెంటు మోటర్ను బిగించి వాటర్ లెవల్ ఎక్కిస్తుండగా ప్రమాదవశాత్తు తనకు కరెంట్ షాక్ తగిలి శనివారం మధ్యాహ్నం 2గంటలకు అక్కడికక్కడే మృతిచెందారు. మృతుడి భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు ఎస్ఐ వెంకన్న కేసు నమోదు చేసుకొని పంచానామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఎంజిఎంకు మృతదేహాన్ని తరలించారు.

## పిల్లలకు ఆరోగ్యవంతమైన పౌష్టికాహారం అందించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్. మహేందర్ జీ**

**640 అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణ పక్వాడ**

**ములుగు జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా**



ములుగు, మార్చి 23, ప్రభాతవార్త : అంగన్‌వాడీ కేంద్రాలలోని పిల్లలకు గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యవంతమైన పౌష్టికాహారం అందించాలని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సిహెచ్. మహేందర్ జీ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని అర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో పోషణ పక్వాడ ముగింపు ఉత్సవాలను ఐసిడిఎస్ అధికారి స్వర్ణలత లెనినా శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు రుచికరమైన పౌష్టికాహారాన్ని అందించాలని తెలిపారు. పోషణ పక్వాడ కార్యక్రమం మార్చి 9 వ తేదీ నుండి 23 వ తేదీ వరకు నిర్వహించడం జరిగిందని, దీనిలో భాగంగా చిరుధాన్యాలు, గుడ్లు, ఆకుకూరలు వల్ల కలిగే లాభాలు స్థానిక అంగన్‌వాడీ టీచర్స్ ద్వారా అందరికీ వివరించామని పేర్కొన్నారు. జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా మాట్లాడుతూ ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి 640 అంగన్‌వాడీ కేంద్రాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. పౌష్టికాహారంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలామృతం తో పాటు పౌష్టికాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శ్రీనివాస్ కుమార్, జిల్లా వైద్యాధికారి అల్లం అప్పయ్య, ఎస్సీ డెవలప్‌మెంట్ అధికారి తుల రవి, జిల్లా మైనార్టీ అధికారి ప్రేమలత, ఐసిడిఎస్ సిడిపిఓలు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.




## టెట్ దరఖాస్తు ఫీజులను తగ్గించాలి

**తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యుడు,**

**ములుగు జిల్లా ఇంచార్జ్ అచ్చునూరి కిషన్**

ములుగు, మార్చి 23, ప్రభాతవార్త :



టెట్ దరఖాస్తు ఫీజును తగ్గించాలని తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యుడు, ములుగు జిల్లా ఇంచార్జ్ అచ్చునూరి కిషన్ అన్నారు. ఉపాధ్యాయ అర్హత టెట్ పరీక్ష దరఖాస్తు ఫీజును ఒక్క పేపర్‌కు రూ. 1000 లు, రెండు పేపర్లు రాసే వారు రూ. 2000 లు చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని తెలిపారు. గతంలో ఒక్క పేపరు, రెండు పేపర్లు రాసినా రూపాయలు 400 మాత్రమే ఫీజు ఉండేదని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరుద్యోగం పెరిగిపోయిందని ఆయన ఆవేదన చెందారు. ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం టెట్ దరఖాస్తు ఫీజును తగ్గించి గతంలో ఉన్న ఫీజునే కొనసాగించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## బిఆర్ఎస్‌లో చేరిన ములుగు బిఎస్‌పి నాయకులు

**భూక్య జంపన్నను అభినందించిన కేటీఆర్**

**బిఆర్ఎస్‌తోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి**

**ములుగు జిల్లాలో బిఆర్ఎస్ పటిష్టతకు కృషిచేస్తా**

**సీనియర్ల సలహాలు, సూచనలతో ముందుకు పోతా**

**బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న నాయక్**



ములుగు, మార్చి 23, ప్రభాతవార్త : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపు మేరకు భూక్య జంపన్న ఆధ్వర్యంలో ములుగు జిల్లా నుండి బిఎస్‌పి నాయకులు, కార్యకర్తలు రెండవ దశలో శనివారం హైదరాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్ ఆదేశం మేరకు బాల్క సుమన్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సమక్షంలో సుమారు 100 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ నాయకులు భూక్య జంపన్న తన అనుచరులతో ములుగు నుండి ఉదయం బయలుదేరి హైదరాబాద్ తరలి వెళ్లారు. గత కొద్ది రోజుల క్రితం బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడి తో కలిసి ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జంపన్న నాయక్ కేసిఆర్ సమక్షంలో చేరారు. ములుగు జిల్లాలోని బిఎస్‌పి పార్టీలో చేరేందుకు రెండవ దశలో వచ్చిన కార్యకర్తలను, నాయకులకు బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జంపన్న నాయక్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని, పార్టీ బలోపేతానికి స్థానికంగా ఉన్న సీనియర్ నాయకులను కలుపుకొని వారి సలహాలు సూచనల మేరకు తామంతా కృషి చేస్తామని తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాపాడుతూ బహుజన వాదాన్ని గుండెల్లో పెట్టుకొని పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ లో చేరిన వారిలో బిఎస్‌పి ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం బిక్షపతి గౌడ్, ఏటూరునాగారం మండల అధ్యక్షులు ఎంపెల్లి రాజు, తాడ్వాయి మండల అధ్యక్షులు రాజబాబుతో పాటు మరికొందరు జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## 10వ తరగతి గణిత పరీక్షల్లో రెండు మార్కులు కలపాలి

**తెలంగాణ గణిత ఫోరం ములుగు**

**జిల్లా అధ్యక్షుడు ఏళ్ల మధు సూదన్**



ములుగు, మార్చి 23, ప్రభాతవార్త : పదవ తరగతి గణిత పరీక్షలో 3వ ప్రశ్నకు రెండు మార్కులు కలపాలని తెలంగాణ గణిత ఫోరం ములుగు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్ అన్నారు. 23 వ తేదీన జరిగిన పదవ తరగతి గణిత ప్రశ్నాపత్రం అభ్యసన సామార్థ్యాల భారత్వానికి అనుకూలంగా రూపొందించబడిందని ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థి కనీసం మార్కులు పొంది పాస్ కావడానికి అవకాశం ఉందని, కానీ అనుసంధాన ప్రశ్నలు పాఠ్యపుస్తకంలో లేకున్నప్పటికీ ప్రశ్న పత్రంలో ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇలాంటి ప్రశ్నలను పాఠ్య పుస్తకంలో చేరిస్తే బాగుంటుందని, పాఠ్య పుస్తకం నుండి సూటిగా ప్రశ్నలు అడిగి ఉంటే ప్రతి విద్యార్థి మంచి జిపిఏ సాధించేవారని తెలిపారు. గణిత ప్రశ్నాపత్రంలో మూడవ ప్రశ్నలో ఒక దగ్గర ఫ్లాగ్ పోల్ అని మరొక దగ్గర టవర్ అని ఇవ్వడం వల్ల విద్యార్థులు సందిగ్ధతకు గురి అయ్యారని పేర్కొన్నారు. మూడవ ప్రశ్న అటెంప్ట్ చేసిన ప్రతి ఒక్కరికి రెండు మార్కులు కలుపాలని ఎస్ఎస్‌సి పరీక్షల విభాగా ఉన్నతాధికారులను మధుసూదన్ కోరారు.

## ప్రతి ఇంటికి ఇంకుడు గుంత వుండాలి



**ఆత్మకూరు మార్చి ప్రభాతవార్త**

ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మించే విధంగా ప్రజల్లో అగాహన కల్పించి వాడిన నీరు భూమిలో ఇంకేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ట్రైనింగ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల అన్నారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో శ్రద్ధ శుక్ల పర్యటించారు. ఈ సందర్భంగా పదోవతరగతి పరిక్ష కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. అనంతరం శ్రద్ధ శుక్ల మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కమ్యూనిటి ఇంకుడు గుంతలు నిర్మించాలని, భవిష్యత్ తారాలకు నీటి కొరత రాకుండ చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వుందని చెప్పారు. భూమిలో నీటి శాతం పెరుగుతే భూగర్భ జలలు పెరిగి బావుల్లో, నీరు సంవృద్దిగా లభిస్తుందని సాగు, తాగు నీరు కొదవ వుండదన్నారు. అలాగే ఉపాధి హామీ పనుల వివరాల రికార్డులను పరిశీలించారు. అనంతరంమహిళ సమఖ్య కార్యాలయను సందర్శంచారు. సందర్భంగా మహిళ సంఘాల పని తీరు అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగ పద్మజ, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎపివో రాజిరెడ్డి జిల్లా సమాఖ్య అధ్యక్షులు ఎలుకటి రజిత, ఏపీఎం లలితాదేవి, పాల్గొన్నారు.

## ఐనవోలులో పోలీసుల కవాతు

**ఐనవోలు, మార్చి23, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో శనివారం పోలీసులు కవాతు నిర్వహించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పర్వతగిరి సీఐ శ్రీనివాస్, ఐనవోలు ఎస్సై గైకడి అనిల్‌కుమార్ నేతృత్వంలో సంగెం ఎస్సై నరేష్‌తో పాటు సివిల్ పోలీసులు, సిఆర్పీఎఫ్ కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడారు జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు.



## పెండింగ్‌లో ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**మున్సిపల్ చైర్‌పర్సన్‌ను కలసిన కార్మికులు**



**మంథని - ప్రభాతవార్త**

మంథని మున్సిపాలిటీలోని పారిశుద్య సిబ్బందికి సంబంధించిన పెండింగ్‌లో ఉన్న సమస్యలనను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు కోరారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన పెండ్రు రమ సురేష్‌రెడ్డి, వైస్‌చైర్మన్ సీపతి బానయ్యలను పారిశుద్యసిబ్బందితో పాటు కలసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందించారు గత నాలుగు సంవత్సరాలుగా మున్సిపల్ పారిశుద్య సిబ్బందికి సబ్బులు, నూనెలు, చెప్పులు, బట్టలు రావటం లేదని అదేవిధంగా నాలుగు నెలల నుండి ఏరియర్స్ రావటం లేదని, కార్మికులకు పనిముట్లు ఇవ్వటం లేదని ఆయన పేర్కొన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఏప్రిల్ 1నుండి కార్మికులకు ఒకపూట పని పెట్టుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, నాయకులు వడ్లకొండ రాజయ్య, చిప్పకుర్తి చందు, సింగారపు గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# టెట్ దరఖాస్తులు ఫీజులు తగ్గించాలి

**నిరుద్యోగ అభ్యర్థులను ఆందోళనకు గురి చేయవద్దు ... ఉచిత పథకాలు వద్దు ఉచిత విద్య, వైద్యం పకడ్బంధీగా అమలు చేయాలి : కిషన్**



**ఏటూర్‌నాగారం, మార్చి 23, ప్రభాతవార్త:** టెట్ దరఖాస్తుల ఫీజులు తగ్గించాలని, నిరుద్యోగ అభ్యర్థులను ఆందోళనకు గురి చేయవద్దని, ఉచిత పథకాలు వద్దని, ప్రభుత్వం ఉచిత విద్య, వైద్యం పకడ్బంధీగా అమలు చేయాలని తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యులు, ములుగు జిల్లా ఇంచార్జి అప్పునూరి కిషన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ దరఖాస్తు ఫీజును ఒక్కో పేపర్‌కు రూ. 1000 గా నిర్ణయించారని, రెండు పేపర్లు రాసే అభ్యర్థులకు రూ.2 వేలుగా ప్రభుత్వం నిర్ణయించడం అత్యంత దారుణమని అన్నారు. గతంలో ఒక్క పేపర్, రెండు పేపర్లు రాసినా రూ. 400 మాత్రమే ఉండేదని, ప్రస్తుతం ప్రభుత్వం పెంచిన ఫీజును చూసి అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాల నుండి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకు నిరుద్యోగ యువత అనేక రకాలుగా ఇబ్బందులు పడుతూ తల్లిదండ్రులకు భారం మారి సొంత ఊర్లకు వెళ్లడానికి ఇష్టం లేక అవమానంతో పట్టణంలో ఒక పూట తిని ఒక పూట పస్తులు ఉంటూ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతూ జమాటో, స్విగ్గి, పెట్రోల్ బంక్‌ల్లో, సూపర్ మార్కెట్లు, షాపింగ్ మాల్స్‌లో పని చేస్తూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ప్రకటించి అర్హతగా టెట్ నోటిఫికేషన్ విడుదల చేసి ఒకొక్క పేపర్‌కు రూ. 1000 నిర్ణయించడం నిరుద్యోగ అభ్యర్థులను ఆందోళనకు గురి చేయడమేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారెంటీల్లో భాగంగా ఉచిత పథకాన్ని అమలు చేస్తూ నిరుద్యోగ అభ్యర్థుల నుండి వేల రూపాయలను దండుకోవాలని చూడటం రాష్ట్ర ప్రభుత్వానికి సమంజసం కాదని అన్నారు. వెంటనే టెట్ దరఖాస్తు ఫీజు రేటు తగ్గించి గతంలో ఉన్న ఫీజు రూ. 400 కొనసాగించాలని నిరుద్యోగ అభ్యర్థుల పక్షాన ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




# టీబీ రహిత జిల్లాగా మార్చేందుకు సమిష్టిగా కృషిచేయాలి

**వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.వెంకటరమణ**

**వరంగల్ కలెక్టరేట్, మార్చి 23 ప్రభాతవార్త :** వరంగల్ జిల్లాను క్షయ రహిత జిల్లాగా మార్చేందుకు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. ప్రపంచ టీబీ దినోత్సవం ఆదివారం సెలవు దినం కావడంతో శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమావేశ మందిరంలో ప్రపంచ టీబీ రహిత దినోత్సవం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అధ్యక్షతన జరుపుకోవడం జరిగింది. అనంతరం అడిషనల్ డీఎంహెచ్‌ఓ డా.సుందర్‌సింగ్ వార్షిక నివేదికను సమర్పించారు. ఈసందర్భంగా డా.వెంకటరమణ మాట్లాడుతూ వచ్చే 2025సంవత్సరం నాటికి జిల్లాను టీబీ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతీ ఒక్కరూ సమిష్టిగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. 2024సంవత్సరంలో వరల్డ్ టీబీ డే థీమ్ అయినటువంటి ఎస్ వి కెన్ ఎండ్ టీబీ సిబ్బంది ప్రజలలోకి బాగా తీసుకెళ్లాలని సూచించారు. జిల్లాలో వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది ప్రతీ గృహంలో సందర్శించి టీబీపై అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా నూతన కేసులను గుర్తించి చికిత్స అందచేసి ఆన్‌లైన్‌పోర్టల్ నందు నమోదు చేయాలని, అంతేకాకుండా ప్రతీ టీబీ రోగికి రూ.500 పారితోషికం అందేవిధంగా పాటుపడాలన్నారు. రాష్ట్రంలో ఆరోగ్యశాఖలో జిల్లాను ప్రథమస్థానంలో ఉంచడానికి ప్రతీ ఒక్కరు కృషిచేయాలని ఆదేశించారు. జిల్లానందు ఎంపిక చేసిన ప్రతీ గ్రామపంచాయతీని టీబీ ముక్తి గ్రామపంచాయతీలుగా ప్రకటింప చేయాలని సూచించారు. వైద్య ఆరోగ్యసిబ్బంది టీమ్ వర్క్‌లో పనిచేస్తూ విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆశ డే నందు పట్టణ ఆరోగ్య పోషకాహార దినోత్సవం, గ్రామీణ పోషక దినోత్సవం రోజులలో టీబీ పర్యవేక్షకులు ప్రాథమిక, పట్టణ ఆరోగ్యకేంద్రాలను సందర్శించి క్షయవ్యాధిపైన అవగాహన పెంచాలని సూచించారు. టీబీ నియంత్రణకొరకు సమాజంలోని ప్రతీ వ్యక్తి బాధ్యతగా తమవంతు పాత్ర పోషించాలన్నారు. అనంతరం సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్‌వో డా.సుధర్‌సింగ్, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు డా.గోపాలరావు, డా.ప్రకాష్, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.






# జాతీయోద్యమ వీరుల స్ఫూర్తితో మతోన్మాద ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడుదాం




**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 23 ప్రభాతవార్త :** దేశంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కుల, మతోన్మాద ఫాసిజానికి వ్యతిరేకగా జాతీయోద్యమ వీరులైన షహీద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థి, యువత పోరాడి కుల మతోన్మాద విచ్చు కత్తుల నుంచి దేశాన్ని రక్షించుకోవాలని పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు పిలుపునిచ్చారు. శనివారం కేయూలో షాహిద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ నాడు దేశాన్ని బ్రిటీష్ సామ్రాజ్యవాదులు ఈస్ట్ ఇండియా కంపెనీ పేరిట దోచుకుంటే నేడు భారతపాలకులైన బీజేపీ ప్రభుత్వ సహకారంతో ఆదాని, అంబానీ,టాటా, బిర్లా లాంటి అనేక బహుళజాతి కంపెనీలు దేశ ఆర్థిక వ్యవస్థను దోచుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. స్వేచ్ఛ, సమానత్వ సమాజ స్థాపన కోసం ప్రాణ త్యాగాలకు వెనుకాడకుండా ఉరికొయ్యలను ముద్దాడిన జాతీయోద్యమ వీరులైన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల పోరాట స్ఫూర్తితో విద్యార్థి యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోపీడీఎస్‌యు కేయూ అధ్యక్షులు అశోక్‌కుమార్, రమేష్, కుమార్ రాథోడ్, ప్రశాంత్, కళ్యాణ్, మంగీలాల్, మౌనిక, శిరీష, సురేష్ రాథోడ్, కళ్యాణి సంగీత, అనూష, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వివేక్‌ను విమర్శించే స్థాయి గోమాసకు లేదు

**బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకోవాలి**

**సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గుమ్మడి కుమారస్వామి**



**గోదావరిఖని, ప్రభాతవార్త.** వివేక్ లాంటి నాయకున్ని విమర్శించే స్థాయి గోమాస శ్రీనివాస్‌కు లేదని, ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గుమ్మడి కుమారస్వామి గోమాస శ్రీనివాస్ ను హెచ్చరించారు. గత రెండు రోజుల క్రితం గోమాస శ్రీనివాస్ ప్రెస్‌కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి బిజెపి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి స్థాయిలో కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ జి.వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ మాజీ సభ్యులు, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్‌ను విమర్శించడాన్ని ఆయన తీవ్రంగా పరిగణించారు. ఈ మేరకు ఆయన గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి గోమాస శ్రీనివాస్ మాటలను ఖండించారు. గోమాస శ్రీనివాస్ బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకొని, తాను ఒక పార్లమెంట్ అభ్యర్థిగా ప్రజల్లోకి పోవాలని సూచించారు. పెద్దపల్లి పార్లమెంట నియోజక వర్గంలో గత రెండున్నర, మూడు దశాబ్దాల కాలంగా వెంకటస్వామి, ఆయన కుటుంబీకులు ఈ ప్రాంతంలో అనేక సేవ కార్యక్రమాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. విశాఖ చారిటబుల్ ట్రస్ట్ పేరుతో అనేక సేవా కార్యక్రమాలు, పాఠశాల భవనాలు, పేద వారికి ఉచిత వైద్యం, అనేక ఆర్థిక సహాయం లాంటి కార్యక్రమాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. వివేక్ లాంటి సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉన్న కుటుంబాన్ని విమర్శించడం మానుకోవాలని ఆయన హితవు పలికారు.

# వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.** యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ 38వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలీ ఠాకూర్ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామగుండం నియోజక వర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మారెల్లి సుశీల రాజిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండేటి రాజేష్, నాయకులు జక్కుల దామోదర్ రావు, మార్క రాజు, మహిళా అధ్యక్షురాలు బండారి సునీత, సాంబయ్య, రాకేష్, అజయ్, సరోత్తం రెడ్డి తదితరులున్నారు.

# ఖమ్మంపల్లిని సందర్శించిన డిఎల్‌పిఓ

**ముత్తారం, ప్రభాతవార్త.** ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామాన్ని శనివారండిఎల్‌పిఓ శంకరయ్య సందర్శించారు. గ్రామంలో డ్రైనేజీల్లో చెత్తా చెదారం పేరుకుపోయి దోమలు వ్యాప్తి చెంది ప్రజలు రోగాల భారిన పడుతున్నారన్న సమాచారం మేరకు ఆయన ఎంపిఓ వేణుమాధవ్‌తో కలిసి గ్రామంలో తిరిగి డ్రైనేజీలను పరిశీలించారు. పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని పరిశీలించిన ఆయన అధికారులు, పారిశుద్ధ్య కార్మికులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించి క్లోరినేషన్ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.



# మంథని మున్సిపల్ చైర్ పర్సన్‌కు సన్మానం

**ముత్తారం, ప్రభాతవార్త.** ఇటీవల మంథని మున్సిపల్ చైర్ పర్సన్‌గా నూతనంగా ఎన్నికైన పెండ్రు రమా సురేష్ రెడ్డిని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, అడవీ శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. మంథనిలోని ఆమె స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి, నూతనంగా ఎన్నికైన సందర్భంగా శాలువా కప్పి సత్కరించి, అభినందనలు తెలిపారు.

# ట్రాఫిక్ అస్తవ్యస్తం నియంత్రణ శూన్యం..!

**-ట్రాఫిక్ జామ్‌తో అవస్థలు..**
**-ప్రధాన కూడళ్లతో రహదారిని ఆక్రమించిన వ్యాపారాలు**
**-పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో ఇబ్బందులు..**
**-ట్రాఫిక్ నియంత్రించని అధికారులు..**

*ప్రభాతవార్త-పరకాల:*

పరకాల పట్టణంలో ట్రాఫిక్ గాడి తప్పుతోంది. వాహనాల రద్దీ పెరిగినా క్రమబద్దీకరణ చర్యలు శూన్య మయ్యాయి. బస్టాండ్ కూడలితో పాటు పట్టణంలో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారింది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నది. వాహనాలు నిలిపేందుకు స్థలాలు లేకపోవడంతో వాహనదారులు వాటిని రహదా రిపైనే నిలుపుతున్నారు. బస్టాండ్ కూడ లిలో నలువైపుల నుంచి వచ్చే వాహనాలపై సరైన నియంత్రణ లేకుండా పోయింది. ఏ వాహనం ఎటువైపు నుంచి వస్తుందో తెలియకుండా ఉంది. ట్రాఫిక్ నిబంధన ఊసే లేకుండా పోతోంది. వెల్లంపల్లి రోడ్డు, బస్టాండ్ సెంటర్, జయా థియేటర్ రోడ్డు కూడళ్లలో వాహనాలతో పాటు, పండ్ల దుకాణాలను రోడ్లపై పెడు తుండడంతో వాహనాల రద్దీ పెరిగితే రాకపోకలకు ఇబ్బంది తప్పడం లేదు. గతంలో అధికారులు వాహనాల క్రమబద్ధికరణ కోసం రహదారి పక్కన మార్కింగ్ చేసి వాహనాలు, పళ్ల దుకాణాలను రోడ్లపై ఉంచ కుండా నియంత్రించారు. ఇరువైపులా రహదారి పక్కన వివిధ రకాల దుకాణాలు ఉన్నాయి. అసలే రహదారి ఇరుకుగా ఉండగా కిరాణా వస్తువులు, పండ్లు, ఇతర సరుకులు దింపు తున్నప్పుడు, తీసుకెళ్తున్నప్పుడు వాహనాలు నిలపడం సాధార ణమవగా రద్దీ పెరిగి నప్పుడల్లా రాకపోకలకు ఇబ్బందులు ఎదు రవుతున్నాయి. ఈ ప్రధాన కూడళ్లలో పోలీసు సిబ్బందిని నియమించి, ఎప్పటికప్పుడు ట్రాఫిక్ రద్దీని నివారిస్తూ, రోడ్లపై వాహనాలు నిలుప కుండా చేస్తే బాగుంటుందని ప్రయాణికులు అంటున్నారు. ఆటోలు కూడా ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేస్తూ ఇబ్బంది పెడుతున్నారని ప్రజలు అంటున్నారు. వారంతపు సంత జరిగే ప్రతీ ఆదివారం ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. దీన్ని అదుపు చేయాలని పోలీస్ అధికారులకు వాహనదారులు బాటసారులు కోరుతున్నారు.

**పార్కింగ్ స్థలాలు ఏవి..?**



పట్టణంలో వాహనాలు నిలిపేందుకు ప్రత్యేకంగా స్థలాలు లేవు. దీంతో వారంతా రహదారిపైనే వాహనాలను నిలుపుతున్నారు. దీంతో కూం్‌గాయల మార్కెట్, బస్టాండ్ సెంటర్, జయా థియేటర్ రోడ్డు వెల్లంపల్లి రోడ్డులో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది.

**రహదారులపైనే వ్యాపారాలు....**

పట్టణంలో పలుచోట్ల రహదారిపైనే తోపుడు బండ్లు, ఇతర వాహనాలు నిలిపి పలు రకాల వ్యాపారలు చేస్తున్నారు. కాగా కోనుగోలుదారులు పెరిగినప్పుడు వాహనదారులు ఇబ్బంది పడు తున్నారు. పళ్ల దుకాణాలు రహదారిపైకి విస్త రించడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

# ఆరంభంలోనే భగభగలు

**-రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు**
**-నిర్మానుష్యంగా మారుతున్న రహదారులు**
**-బయటకు వెళ్లలేని పరిస్థితి**

*ప్రభాతవార్త-పరకాల:*

వేసవి కాలం ఆరంభంలోనే భానుడు ప్రజలపై తన ప్రతాపాన్ని చూపు తుండడంతో ప్రజలు బయటకు వెళ్లేందుకు జంకుతున్నారు. రోజురోజుకు పెరుగు తున్న ఉష్ణోగ్రతలతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మార్చి నెలలోనే ఎండ తీవ్రత ఈ విధంగా ఉంటే ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితి ఏ విధంగా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రతి నిత్యం రద్దీగా ఉండే బస్టాండ్ చౌరస్తా, వ్యాపార సముదాయాలు ఎండల తాకిడికి గిరాకీలు లేక వెలవెలబోతున్నాయి. ఉదయం 11 గంటల దాటిందంటే రోడ్లపైకి జనం రావడానికి భయప డుతున్నారు .పనుల నిమిత్తం బయటకు వెళ్లాల్సి వస్తే ఉదయం, సాయంత్రం వేళల్లోనే వెళ్తున్నారు. మధ్యాహ్నా సమయంలో ప్రజలు, వాహనదారులు తిరగకపోవడంతో రోడ్లన్నీ బోసిపోతున్నాయి. ప్రధానంగా వ్యవసాయ పనులకు వెళ్తే రైతులు, కూలీలు ఎండల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే, ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలు తగ జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వేసవి కాలం తాపం నుంచి కాపాడుకోవడానికి ఎక్కువగా కొబ్బరి బొండాలు, నిమ్మకాయ పానీయాలు, లస్సీలు, పండ్ల రసాలు తాగి సేద తీర్చుకుంటున్నారు.

# అడవులను వదిలేసినట్లేనా ..?

**-అడవుల్లో చెత్తాచెదారం .. హాని చేసే పారిశుద్ధ్యం**
**-అంతరించిపోతున్న ప్లాంటేషన్‌లపై పట్టింపులేనట్లేనా ?**
**-గాలికి వదిలిన ఇమ్మడిగుడెం చెక్‌పోస్టు**
**-దొంగల పాలు అయిన సోలార్**
**-తరిగిపోతున్న బంజర టేకు ప్లాంటేషన్**
**-పై ఉన్నతాధికారులకే పట్టింపులేదాయే .. అడవుల ప్రగతి**



*మేడారం, ప్రభాతవార్త :*

మానవాళితో పాటు పశు పక్షాదుల మనుగడకు అడవులు దోహద పడు తున్నాయి. అధికారులు, సిబ్బంది అనుకున్నంతగా ఉన్నారు. పై ఉన్నతాధికారులకే పట్టింపులేక అడవులను వదిలేసినట్లేనా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. పొద్దున్నే పోవడం, సాయంత్రానికి రావడం అవుతుంది. పట్టణాలకే పరిమితం అయ్యారని పై ఉన్నతాధికారులు పట్టింపులేకుండా పోయిందనే విమర్శలు ఉన్నాయి. అడువుల అభివృద్ధికి దోహద పడాల్సిన అధికారులే నెత్తిన చేతులు పెట్టుకుని ఉంటున్నారు. గ్రామస్థాయిలో పనిచేస్తున్న కింది స్థాయి సిబ్బంది మాత్రం కండ్లలో ఒత్తులు వేసుకుని కాపలా కాస్తున్నారు. ఎంత కాపలా కాసినా అడివి అంతా అయిపోయింది. స్మగ్లర్ల గొడ్డలి వేటుకు బలైపోయాయి. మీటర్‌కు ఒక చెట్టు ఉండాల్సింది. ఇప్పుడు మూడు మీటర్లకు ఒక చెట్టు ఉంటున్నాయి. టేకు ప్లాంటేషన్‌లు, అయితే రోడ్డు పక్కకు మాత్రమే ఉంటున్నాయి. టేకు చెట్లు అక్కడక్కడ కనిపిస్తున్నాయి. లోపలికి వెళితే మాత్రం మొత్తానికే నరికివేతకు గురయ్యాయి. తాడ్వాయి, బంజర ఎల్లాపురం, దామెరవాయి, లవ్వాల, కొండపర్తి, భూపతిపురం శివారు, బీరెల్లి, కామారం, వైపు అడువుల మాత్రం లేకుండా అడ్డు అదుపు లేకుండా అంతరించాయి.



**-కనుమరుగు అవుతున్న బంజర ప్లాంటేషన్**

తాడ్వాయి నుంచి బీరెల్లి రంగాపురం వెళ్ళే ప్రధాన రోడ్డుకు దగ్గరగా ఉన్న బంజర ఎల్లాపురం ఎదురుగా టేకు ప్లాంటేషన్ కనపడుతుంది. ఎప్పుడో 500ల సంవత్సరాల క్రితం టేకు మొక్కులు పెట్టి 200ల ఎకరాల్లో ప్లాంటేషన్ పెంచారు. పూర్వ కాలంలో అడవుల ప్రగతి, దోహదపడే అవసరాలు పూర్వికులకు తెలిసి ఉన్నాయి. అడవులను నరకకుండా కాపాడారు. ప్రస్తుతం సమాజంలో మానవులకు స్వార్థం పెరిగింది. అడువుల అవసరాలను తమ స్వార్థ పనులకు ఉపయోగించుకుంటున్నారు. బంజర ఎల్లాపూర్ సమీపంలోని టేకు ప్లాంటేషన్ మొక్కలపై కన్ను పడింది. గతంలో రాత్రి వేళల్లో చెట్లు నరికి అమ్ముకునేంది. కానీ ఇప్పుడు మాత్రం ప్రయాణికులు తిరుగుతుండగానే చెట్ల నరకడం పగటి పూట పరిపాటిగా మారింది. అడవి శాఖ అధికారుల కంట పడినా పట్టిపట్టనట్లుగా ఉంటున్నారనే ఆరో పణలు ఉన్నాయి. ప్లాంటేషన్ అంతా అంతరించిపోయి కనుమరుగు అవుతుంది. పై ఉన్నతాధికారులు కనుమరుగు అయిన చెట్ల స్థానంలో హరితహారం మొక్కలను నాటితే రెండు, మూడు సంవత్సరాలకైనా చెట్ల ప్రగతి కనిపిస్తుంది.

**-అడువుల్లో చెత్తాచెదారం హానికరమే ..**

పస్ర నుంచి తాడ్వాయి మధ్యలో, తాడ్వాయి నుంచి మేడారం మధ్యలో చెట్ల కింద పర్యాటకులు ఆగుతున్నారు. వంట వార్పు చేసి వ్యర్థ పదార్థాలను వదిలివేసి వెళ్తున్నారు. ప్లాస్టిక్ గ్లాసులు, ఇస్తారాకులు, వ్యర్థ పదార్థాలు వదలడంతో భూమి మీద పడిన వర్షపు నీరంతా భూమిలోకి ఇంకిపోకుండా అడ్డుపడుతున్నాయి. దీంతో రోడ్డు పక్కన గల అటవీ చెట్లలో చెత్తా, చెదారం, విపరీతంగా పడి ఉంది. అడవులు నాశనం కాకుండా సెక్షన్ అధికారితో పాటు బీట్ అధికారులు విధులు నిర్వహిస్తూ అడవుల్లో పర్యటకులు ఆగకుండా కాపలాకాస్తున్నారు. ఎండ తీవ్రత ఉన్నప్పటికి చెక్‌పోస్టు వద్ద ఉండడం అంటే మామూలు విషయం కాదు. చూసిన ప్రయాణికులే అభినందిస్తున్నారు. పై ఉన్నతాధికారులు మాత్రం ఏ మాత్రం పట్టింపులేకుండా ఉండడం గమనార్హంగా ఉంది.

# దేవుని గుట్ట పోస్టర్‌ను ఆవిష్కరించిన దనసరి సూర్య

*ములుగు, మార్చి 23, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా కేంద్రంలో దేవుని గుట్ట లక్ష్మీ నరసింహ స్వామి జాతర పోస్టర్‌ను ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదం ప్రవీణ్ తో కలిసి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, మంత్రి సీతక్క తనయుడు దనసరి సూర్య శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు నేపాల్ రావు, ములుగు మండల యూత్ కాంగ్రేస్ వర్కింగ్ ప్రసిడెంట్ బండి మధు, దేవస్థానం కమిటీ సభ్యులు వెంకటస్వామి, అక్కల పోశయ్య, గుండెబోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ప్రశాంతముగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు

*ప్రభాతవార్త-బాలసముద్రం:*

హనుమకొండ జిల్లాలో శనివారం నిర్వహించబడిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతముగా జరిగినవని హనుమకొండ జిల్లా విద్యాశాఖాధికారి డా. అబ్దుల్ హై తెలిపారు. శనివారం జరిగిన గణితం పరీక్షలో రెగ్యులర్ విద్యార్థులు 12032 గాను 12018 మంది విద్యార్థులు 99.88% శాతం హాజరు అయినారు. అలాగే ప్రైవేట్ విద్యార్థులు 125గాను 117 మంది విద్యార్థులు 93.6% శాతం హాజరు అయినారన్నారు. జిల్లా కలెక్టర్ 02 పరీక్షా కేంద్రములు, అడిషనల్ కలెక్టర్(లోకల్ బాడి) 02 పరీక్షా కేంద్రములు, జిల్లా విద్యాశాఖాధికారి 11 పరీక్షా కేంద్రములు మరియు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు 24 పరీక్షా కేంద్రములు తనిఖీ చేశారు అని హనుమకొండ జిల్లా విద్యాశాఖాధికారి డా. అబ్దుల్ హై తెలియజేశారు.

# ప్రజలకు త్రాగునీరు అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదు

**-జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్‌టోప్పో**

*మరిపెడ, మార్చి 23, ప్రభాతవార్త*



వేసవికాలంలో ప్రజలకు త్రాగునీరు అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని మహబూబాబాద్ జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్‌టోప్పో అధికారులను ఆదేశించారు. శనివారం మండలంలోని అబ్బాయిపాలెం శివారు ఎదుర్లగుట్టపై నిర్మించిన మిషన్‌భగీరథ వాటర్ గ్రిడ్ ఫిల్టర్ బెడ్స్, మిషన్ భగీరథ గ్రిడ్, త్రాగునీరు అందించే వనరులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని మున్సిపల్ పరిధి, గ్రామాలలో త్రాగునీరు సమస్య లేకుండా పక్కా ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటికే పలు దఫాల్లో త్రాగునీటిపై సంబందిత అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి అధికారులకు తగు ఆదేశాలు, సూచనలు జారీ చేశామని తెలిపారు. గ్రామాల్లో ఉన్న చేతిపంపులు, బోర్లు, మంచినీటి బావులు, తదితర వాటర్ సప్లై వనరులను వాడుకలోకి తేవడానికి క్షేత్రస్థాయిలో ప్రణాళికలు సిద్దం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ రవీందర్, డిఈ ఉపేందర్, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ.సురేందర్, డిఈ స్వామిదాస్, ఎంపిడివో రేవతి, ఏఈ నిశాంత్ పాల్గొన్నారు.



# ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం

**-టి.బి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి**
**-జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి**

మహబూబాబాద్,మార్చి 23,ప్రభాతవార్త

జిల్లాలో టి.బి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని మహబూబాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి అన్నారు. శనివారం ప్రపంచ క్షయ నివారణ దినోత్స వాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్యశాఖ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే వి.హెచ్.యస్.డి క్షయవ్యాధి లక్షణాలు, నివారణ, పూర్తి చికిత్స పై అవగాహన కల్పించా లన్నారు. రాష్ట్రీయ బాల సంస్థ కార్యక్రమంలో భాగంగా ఆర్‌బిఎస్‌కె టీంలు పాఠశాలలను సందర్శించి విద్యార్థుల్లో కూడా క్షయవ్యాధిపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి మంగళ, గురు వారాల్లో నిర్వహించే ఆరోగ్య మహిళా కార్యక్రమాలలో మహిళలకు ఊపిరితిత్తుల ద్వారా వచ్చే క్షయవ్యాధి కాకుండా శరీరంలోని ఏ భాగానికైనా క్షయవ్యాధి సోకవచ్చుననే విషయాన్ని అవగాహన కల్పించారు. క్షయ నియంత్రణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మురళీధర్ జిల్లాలో 8 మైక్రోస్కోపిక్ సెంటర్లు, ఐదు టీబి యూనిట్లు, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సిబి నాట్ ద్వారా క్షయవ్యాధి నియంత్రణకు పాటుపడుతు న్నామ న్నారు. వైద్యశాఖలో క్షేత్రస్థాయి సిబ్బంది గృహ



సందర్శన చేసినప్పుడు క్షయవ్యాధి లక్షణాలు ఉన్న వారికి తెమడ పరీక్ష చేయించి వందశాతం కేసులను గుర్తించి పూర్తిస్థాయి చికిత్స ను అందజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ అంబరీష, ప్రోగ్రాం



అధికారులు డాక్టర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్లు నాగేశ్వర్‌రావు, విజయ్ కుమార్, శ్రావణ్‌కుమార్, ఇంచార్జ్ డిపిహెచ్‌ఎన్‌ఓ కావేటి మంగమ్మ, డిప్యూటి మాస్‌మిడియా అధికారి ప్రసాద్, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ రవీందర్‌రావు, సిహెచ్‌ఓ కృష్ణార్జునరావు, ఎన్‌సిడి కోఆర్డినేటర్ వెంకటేశ్వర్‌రాజు, హెల్త్ ఎడ్యుకేటర్ మహేం దర్‌రెడ్డి, పురుషోత్తం, గీత, సబ్‌యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, టి.బి ప్రోగ్రాం మేనేజర్ నీలిమశ్వేత, అశోక్, ఎన్‌హెచ్‌ఎం డిపిఓ రుక్ముద్దిన్, డిడిఎం సామిత్, రాజ్‌కుమార్, అరుణ్, మనోహర్, శ్రీనివాస్, సూపర్‌వైజర్లు, టిబిహెచ్‌విలు, ల్యాబ్ టెక్నీషియన్‌లు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడ్డ ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పాలా కాపాడుకుంటా..

**-పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

ప్రభాతవార్త-హన్మకొండ:

కష్టపడ్డ ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పాలా కాపాడుకుంటానని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.సంగెం మండలంలో పాటు 17వ డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ గ్రామ,బూత్ స్థాయి నాయకులతో నర్సంపేట రోడ్‌లోని ఊకల్ వద్దగల ఎస్‌ఎస్ గార్డెన్స్‌లో శనివారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పోలింగ్ బూత్ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై పోలింగ్ బూత్‌ల వారిగా సమీక్షించారు.అనంతరం వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన అసెంబ్లీ ఎన్నికలలో గెలుపు కోసం అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి పట్టుదలతో కసితో పని చేసిన కార్యకర్తలను, నాయకులను అభినందించారు.అదే పట్టుదల కసితో రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో



గెలిపించాలని కోరారు.గత 10 సంవత్సరాల బిఆర్‌ఎస్ దుర్మార్గపు పాలన చేసిందని అభివృద్ధి పేరిట అందినంతా దోచుకుని వేల కోట్లు కేసీఆర్ కుటుంబం సంపాదించారని,బిఆర్‌ఎస్ పాలనలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని కార్యకర్తలపై దాడులు చేసిన భయపెట్టిన కేసులు పెట్టిన భయపడకుండా గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి ఎంతో కష్టపడ్డారని వారి సేవలను మర్చిపోలేని అన్నారు.కార్యకర్తల కష్టంకు తోడు బిఆర్‌ఎస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత పెరగడం రాష్ట్రంలో మార్పు కోరుకోవడంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు.

# ఎన్నికల ప్రచార వ్యయంపై అడీషనల్ కలెక్టర్ సమీక్షా

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లఓ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల ఎన్నికల ప్రచార వ్యయానికి సంబంధించిన రేటు చార్టుపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో హనుమకొండ జిల్లా అడీషనల్ కలెక్టర్ శనివారం ఎం.వెంకటరెడ్డి సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో నిర్వహించే సభలు, వేదిక, ప్రచారానికి వినియోగించే స్పీకర్లు, చైర్లు, టెంట్ సామాగ్రి, బ్యానర్లు, పోస్టర్లు, హోర్డింగ్స్, కటౌట్స్, ఫ్లెక్సీలు, వీడియో కవరేజ్, వాహనాలు, తదితర ఎన్నికల ప్రచారానికి సంబంధించిన సామాగ్రి ధరల పట్టికను హనుమకొండ జిల్లా అడీషనల్ కలెక్టర్ వెంకటరెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేసి వారి అభిప్రాయాలను అభ్యంతరాలను స్వీకరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, వెల్లడించిన అంశాలను వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, వరంగల్ జిల్లా కలెక్టర్‌కు రిపోర్టును అందజేయనున్నట్లు




అడీషనల్ కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు, వెంకటేష్, నారాయణ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, నేహాల్, రజనీకాంత్, మణి, శ్యామ్, లక్ష్మణ్, జైపాల్‌రెడ్డి, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా సభ్యులు

పోచమ్మ మైదాన్, మార్చి 23, ప్రభాతవార్త

సమాచార హక్కు రక్షణ చట్టం-2005 ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సమాచార హక్కు చట్టానికి సంబంధించిన కమిషనర్‌లను నియమించాలని కోరారు. కాంగ్రెస్ హయంలో తీసుకొచ్చిన ఈ చట్టాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయాలని, చట్టాన్ని గురించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం మంత్రికి సభ్యులందరూ సమాచార హక్కు రక్షణ చట్టం డైరీని అందజేశారు. ముఖ్యంగా ధరణి సమస్యలపై భవిష్య తులో తలెత్తే సమ స్యలపై సమగ్ర రిపోర్టు రెవెన్యూ మంత్రికఇ అందించారు. ఈ కార్యక్రమంలో సమా చార హక్కు రక్షణ చట్టం 2005 ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు చెట్ల



బోయిన విద్యాసాగర్, ఉమ్మడి వరంగల్ జిల్లా జనరల్ కార్యదర్శి మహమ్మద్ ఆమీర్ ఖాన్, జనగాం జిల్లా అధ్యక్షులు భూక్యాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వార్త

## మైనర్‌బాలికపై దాడికి యత్నించిన ఇన్స్‌స్పెక్టర్ సస్పెండ్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



మైనర్‌బాలికపై లైంగిక దాడికి యత్నించి ఫోక్సో కేసులో అరెస్టు అయిన భూపాలపల్లి జిల్లా సైబర్ క్రైం ఇన్స్‌స్పెక్టర్ బండారి సంపత్ కుమార్‌ను సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ 1 ఐజీ ఎ.వి.రంగనాథ్ ఉత్తర్వులు జారీచేశారు. భూపాలపల్లి జిల్లాలో సైబర్ క్రైం ఇన్స్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న బండారి సంపత్‌కుమార్ గతంలో వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని కేయూసి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా విధులు నిర్వహించే సమయంలో ఒక మహిళతో ఏర్పడింది. సదరు మహిళ కేయూసి పోలీస్టేషన్ పరిధిలోనే ఓ కాలనీలో నివాసం ఉంటుంది. ఇన్స్‌స్పెక్టర్ సంపత్ పరిచయంతో మహిళా కాపురంలో గడవలు రావడంతో భర్తతో దూరమైన మహిళా భర్త గతంలో వరంగల్ పోలీస్ కమీషనర్ రంగనాథ్‌కు ఫిర్యాదు చేయగా సంపత్‌కుమార్ సీపీ రంగనాథ్ వీఆర్ అటాచ్ చేశారు. కొద్ది రోజుల తర్వాత సంపత్‌కుమార్ ఇన్స్‌స్పెక్టర్‌గా పదోన్నతిపై భూపాలపల్లి జిల్లా సైబర్ క్రైం ఇన్స్‌స్పెక్టర్‌గా నియమించబడ్డాడు. ఇదే క్రమంలోన ఇన్స్‌స్పెక్టర్ సంపత్ సదరు మహిళ వద్దకు వస్తూ పోతున్న క్రమంలో సంపత్ దృష్టి మహిళ కుమార్తెపై పడింది. ఇటీవల కాలం ఇన్స్‌స్పెక్టర్ సంపత్‌కుమార్ ఆ బాలికపై అత్యాచారానికి యత్నించినందుకు ఇన్స్‌స్పెక్టర్ సంపత్‌పై శాఖపరమైన చర్యల్లో భాగంగా భూపాలపల్లి సైబర్ క్రైమ్ ఇన్స్‌స్పెక్టర్ సంపత్‌కుమార్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు మల్టీజోన్-1 ఐజీ ఎ.వి.రంగనాథ్ వెల్లడించారు.

## రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

రాయపర్తి మార్చి ప్రభాతవార్త



సిఎం రేవంత్‌రెడ్డిని శనివారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మర్యాద పూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న పలు సమస్య లను సిఎంకు దృష్టికి తీసుకెళ్లారు.సిఎంను కలిసిన వారిలో నియోజ కవర్గ ఇంచార్జి ఝాన్సి రెడ్డి,నాయకులు,కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి,హరిప్రసాద్ తది తరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే నాయిని ని కలిసిన బల్దియా ఔట్‌సోర్సింగ్ డ్రైవర్స్‌నూతన కమిటీ

వరంగల్ కార్పోరేషన్, మార్చి 23 ప్రభాతవార్త :

బల్దియా ఔట్‌సోర్సింగ్ డ్రైవర్స్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం ప్రధాన కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఎన్నికలను ముఖ్య అతిథిగా ఓఎస్‌జేఏసీ అధ్యక్షులు పుల్ల రమేష్ ఆధ్వర్యంలో నిర్వ హించారు. సంఘం అధ్యక్షులుగా మేకల దేవేందర్‌ప్రసాద్, ప్రధాన కార్య దర్శిగా నాగుల శ్రీకాంత్,కోశాధికారిగా దొడ్డిపాటి రాజేందర్, ఉపా ధ్యక్షులుగా కొతనతపల్లి కుమార్, కేతిరి పైడయ్య, కార్యదర్శిగా ఉసిల్ల ఆనందరావు, ప్రచార కార్యదర్శిగా వైనాల క్రాంతికుమార్, గుంజ రవి ఎన్నికయ్యారు. ఈసందర్భంగా కార్యవర్గ సభ్యులు, ఓఎస్‌జేఏసీ అధ్యక్షులు పుల్లరమేష్ నూతన కమిటీ సభ్యులతో కలిసి శనివారం పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా వారికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియచేశారు. కార్య క్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాశం రవి,ఏకు సుధాకర్, ఐలయ్య, బైర బోయిన గట్టయ్య, ఆంజ నేయులు పాల్గొన్నారు.





జనగామ వార్త

# దేశ యువత భగత్‌సింగ్ బాటలో పయనించాలి




జనగామ టౌన్, మార్చి23 (ప్రభాతవార్త) : దేశ యువత విప్లవ వీరుడు భగత్‌సింగ్ బాటలో పయనిస్తేనే దేశ సమైక్యత సమగ్రత మతతత్వం మయామవుతుందని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జనగామ జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజారెడ్డి అన్నారు. శనివారం సీపీఐ పార్టీ జనగామ జిల్లా కార్యాలయంలో విప్లవ వీరుడు భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ గుర్రం మధు అధ్యక్షతన జరిగిన సమావేశంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రాజారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 23ఏళ్ల యువకిశోరం తన అధ్యయనం ఆచరణతో దేశ యువతరాన్ని ఒకతాటిపైకి తీసుకవచ్చి సమైక్యత భారతావని సంపూర్ణ స్వాతంత్ర్యంకోసం ఇన్క్విలాబ్ జిందాబాద్ నినాదంతో ఉరికంభం ఎక్కిన మహాయోధుడు యువకిశోరం మన భగత్‌సింగ్ ఆశయాలను ముందుకు తీసుకపోవడమే వారికి నిజమైన నివాళులన్నారు. కార్యక్రమంలో సీపీఐ జనగామ పట్టణ కార్యదర్శి సొప్పరి సోమయ్య, పుప్పాల ఐలయ్య, చామకూర యాకూబ్, దయాన నగేస్, సుదర్శన్, వీరస్వామి, గొల్కొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గోదాల కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం పెంబర్తిలో చలివేంద్రం ప్రారంభం



జనగామ టౌన్, మార్చి23 (ప్రభాతవార్త) : రోజురోజుకు ఎండలు విపరీతం అవుతుండడంతో వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్‌నాయకులు గోదల వంశీధర్‌రెడ్డి తెలిపారు. జనగామ మండలం పెంబర్తి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు గోదల వంశీధర్‌రెడ్డి తండ్రి కీ.శే. గోదల కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రం కార్యక్రమానికి ఏసీపీ దామోదర్‌రెడ్డి కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రజలకు మంచినీరు, మజ్జిగను పంపిణీ చేశారు. అనంతరం గోదల వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఎండలు విపరీతంగా ఉన్న కారణంగా వేసవి కాలం పూర్తయ్యే వరకు చలివేంద్రంలో ప్రతీరోజు స్వచ్ఛమైన తాగునీటిని అందించనున్నట్లు, అదేవిధంగా ప్రతీ సోమవారం మజ్జిగను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ అంబాల ఆంజనేయులు, ఎంపీటీసీ మూల రవి, బంద్రు సిద్దులు, పాక్స్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, మేడ శ్రీనివాస్, బనుక శివరాజ్‌యాదవ్, గొలుసుల దుర్గేశ్, సంపత్, సమి, శ్రీను, భాను, సంకటి యాదగిరి, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# క్షయవ్యాధిని నిర్మూలించడంలో క్షేత్ర స్థాయిలో పని చేసే ఎఎన్ఎంలు, ఆశాలదే ముఖ్య భూమిక

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

క్షయవ్యాధిని నిర్మూలించడంలో క్షేత్ర స్థాయిలో పని చేసే ఎఎన్ఎంలు, ఆశాలదే ముఖ్య భూమిక అని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు జె.అరుణశ్రీ అన్నారు. ప్రపంచ క్షయ నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో పని చేస్తున్న క్షయ నివారణ కార్యక్రమం యొక్క సిబ్బంది, రాఘవాపూర్, రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బందికి అవగాహన సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు జె.అరుణశ్రీ మాట్లాడుతూ క్షయ వ్యాధిని 24 మార్చి, 2025 వరకు నిర్మూలించడంలో క్షేత్ర స్థాయిలో పని చేసే ఎఎన్ఎంలు, ఆశాలదే ముఖ్య భూమికని అన్నారు. క్షయ వ్యాధి లక్షణాల గురించి, ప్రభుత్వం అందిస్తున్న సేవల గురించి, ప్రజల్లో అవగాహన కల్పించాలని, అదేవిధంగా అంగన్‌వాడీ కార్యకర్ _లు, స్వయం సహాయ బృందాల సహాయంతో అవగాహన కార్యక్రమాలను ముందుకు తీసుకుపోవాలని సూచించారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో క్షయ వ్యాధి నిర్మూలన సమావేశంను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ నిర్వహించారు. కార్యక్రమంలో టిబి ప్రోగ్రాం అధికారి కెవి.సుధాకర్ రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కన్వీనర్ కావేటి రాజగోపాల్, ఫిజిషియన్ డాక్టర్ మల్లేశం, పెద్దపల్లి డాక్టర్ కె.శ్రీనివాస్, ధర్మారం డాక్టర్ శ్రీనివాస్ తదితరులున్నారు.



# సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే

పాలకుర్తి, మార్చి23 (ప్రభాతవార్త) : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శనివారం పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని, కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా నియోజకవర్గం సమస్యలను వివరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, కాకిరాల హరిప్రసాద్‌రావు, హనుమాండ్ల నరేందర్‌రెడ్డి, హనుమాండ్ల తిరుపతిరెడ్డి, నియోజకవర్గ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



# దుర్గమ్మ ఆలయానికి విరాళాల అందచేత



తరిగొప్పుల, మార్చి23 (ప్రభాతవార్త) : తరిగొప్పుల మండలకేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గమ్మ ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన పలువురు విరాళాలను ఆలయ కమిటీ బాధ్యులకు అందచేశారు. గ్రామానికిచెందిన జల్లి వెంకటేశ్వర్లు కుటుంబం సభ్యులు రూ. 26,516ల విరాళాన్ని శనివారం ఆలయ కమిటీబాధ్యులైన ఎంపీటీసీ అర్జుల మధుసూదన్‌రెడ్డికి అందచేశారు. ఈకార్యక్రమంలో ఆవుల సంపత్, తలకొక్కుల రవి, పర్మాని కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మృతిపట్ల పరామర్శ




లింగాలఘణపురం, మార్చి23 (ప్రభాతవార్త) : మండలంలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ కార్యకర్త లావు వీరారెడ్డి అనారోగ్యంతో మృతిచెందాడు. ఈసందర్భంగా వీరారెడ్డి కుటుంబాన్ని నేలపోగుల ఎంపీటీసీ, సంస్కృతి సేన రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గుగ్గిళ్ల నర్సయ్య తదితరులు కలిసి పరామర్శించారు.అనంతరం వారికి 50కేజీల బియ్యం అందచేశారు. పార్టీ పరంగా వారి కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో గుమ్మడవెల్లి గ్రామశాఖ అధ్యక్షుడు దండిగ ఐలయ్య, కత్తుల శ్రీనివాస్, రెడ్డి కొండేటి వెంకటరెడినడ, మాజీసర్పంచ్ నక్క రామచంద్రయ్య, కత్తుల శేఖర్‌రెడ్డి, సంఘీ నరసింహులు, వేల్పుల అనిల్, పాశం భాష, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమనీయం... రమనీయం

## శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణం

## - భారీగా తరలి వచ్చిన భక్త జన సందోహం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ప్రహ్లాద పర్వతంపై వెలిసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఉదయం 11గంటల 45 నిమిషాలకు స్వామివారి కల్యాణాన్ని ఆలయ ప్రధాన అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంతాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ఆలయ కమిటీ అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి దంపతులు ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. ఈ కల్యాణానికి గ్రామస్తులు కాకుండా చుట్టూ పక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. కల్యాణ వేడుకల్లో జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి, ఎంపిపి బైరగోని లావణ్య, జడ్పీటిసి నాగం కుమార్, బిఆర్ఎస్ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహ రావు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, ముస్కు ముకుంద రెడ్డి, పొద్దు పొడుపు లింగారెడ్డి, మ్యాకల ఎల్లయ్య, దప్పుల అశోక్, చిలక పెంటయ్య, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, తహశీల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ శ్రీకాంత్, ఆలయ కమిటీ సభ్యులు కటక మల్లేశం, ఏనుగుల లచ్చిరెడ్డి, చింతపల్లి మునీందర్ రెడ్డి, అంబాల శ్రీకాంత్, గడ్డం శ్రీనివాస రెడ్డి, కాసారపు గంగాధర్, గంప పవన్, లింగంపల్లి బాబు, మల్యాల గంగ నర్సయ్య, బుర్ర వెంకట గౌడ్, విక్రుతి శ్రీనివాస్, కొండ లక్ష్మణ్ గౌడ్, జలగం కిషన్ రావు, రమేష్ రావు తదితరులు పాల్గొ న్నారు. భక్తులకు మాజీ సర్పంచ్ గడ్డం పద్మ తిరుపతి రెడ్డి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# బీజేపీ పార్టీ బలోపేతానికి కృషిచేయాలి




పాలకుర్తి, మార్చి23 (ప్రభాతవార్త) : పాలకుర్తి మండలపార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు దుంపల సంపత్ అధ్యక్షతన రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. సమావేశానికి నియోజకవర్గ కోఆర్డినేటర్ సుంకరనేని కోటేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. మండలంలో ఉన్నటువంటి అరవై బూత్ అధ్యక్షులను చైతన్యంచేస్తూ బూత్‌లో పూర్తి కమిటీలను వేస్తూ భవిష్యత్ రాబోయే ఎన్నికల్లో ఇప్పటినుంచే ముందస్తుగా గ్రామాలలో చేరికలను ప్రోత్సహిస్తు ప్రతీ గ్రామంలో బీజేపీని బలోపేతానికి కృషిచేయాలని ఈసందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్ మారం రవి, అమరేందర్, ఘనగాన రాజు, పిట్టల సైదులు, ముక్కిద్దం పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

-ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు

నర్సంపేట, మార్చి 23,(ప్రభాతవార్త)

భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రైతు సంఘం అశోక్ నగర్ గ్రామకమిటీ ఆధ్వర్యంలో సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా,దేశ స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన వీరులు వారన్నారు. జలియన్ వాలీబాగ్ దురంతంతో ప్రభావితమైన ఆయన జీవితం. స్వాతంత్ర్యం కోసం పార్లమెంట్ పై పొగబాంబులతో దాడి చేసి బ్రిటీష్ వాడిని భయపెట్టాడన్నారు .తన సిద్ధాంతాలను కోర్టు నుంచి ప్రజలకు చేరవేసేందుకు ఉపయోగించు కున్నారు. మతోన్మాదం ఈ దేశానికి చాలా ప్రమాదకరమైనదని నాడే ఆయన చెప్పారన్నారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా పౌరసత్వ చట్టం సిఏఏ అమలు చేస్తూ ప్రజలను మతాలవారిగా విడదీసి ఎన్నికల్లో లబ్ధి పొందాలని బిజెపి ప్రయత్నం చేస్తుందని, ఈ మతోన్మాద ఆలోచనలు తిప్పి కొట్టాలని అన్నారు. బిజెపి, మోడీ నిజమైన



దేశభక్తులైతే భగత్ సింగ్ కి భారతరత్న ఎందుకు ప్రకటించారు అన్ని. భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు, యువత పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపల్లి బాబు, వృత్తి సంఘాల నాయకులు మంజుల సాయిలు, రైతు సంఘం నాయకులు పిండి ఉమేష్, పిన్నింటి శ్రీకర్, గదారి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో...**

చెన్నారావుపేట మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్ స్కూల్లో షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవ్ ల 93వ వర్ధంతి ఏఐఎఫ్డిఎస్(అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య) ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం ఏఐఎఫ్డిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ మాట్లాడుతూ బ్రిటీష్ సామ్రాజ్య వాదులపైన తిరుగబాటు చేసిన వ్యక్తి భగత్ సింగ్ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని బ్రిటిష్ వారు భారతీయులపై చేస్తున్న అన్యాయాలపై పోరాటం చేశారు. అలాంటి వ్యక్తి ఆశయసాధనకు యువత ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ, హెచ్ఎం గోదా దేవి, టీచర్స్ గీత, శిరీష, కవిత, సరస్వతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో....**

భగతసింగ్ రాజ్ గురు సుఖదేవ్ ల త్యాగం దేశంలో సూర్యచంద్రులు ఉదయించే అంతకాలం చిరస్థాయిగా నిలిచిపోతుందని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నెక్కొండ మండల కార్యదర్శి ఏఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు అన్నారు. శనివారం నెక్కొండ మండల కేంద్రంలో వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చిలకలపల్లి శ్రీనివాస్, నీరటి సుగుణమ్మ, ఎండి. అఫ్జల్, పిట్టల ముచ్చమ్మ, బాగాతి బిక్షపతి, మాదుగుల చంద్రమ్మ, పొనకంటి కనకమ్మ, భూపెల్లి కనకమ్మ, గౌరారపు నీలమ్మ, గౌరారపు సౌజన్య తెలకపల్లి సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## అక్షర ద స్కూల్ లో ఘనంగా హోలీ సంబరాలు

నర్సంపేట, మార్చి 23, ప్రభాతవార్త



బాలాజీ విద్యా సంస్థలలో భాగమైన అక్షర ద స్కూల్ మరియు బిట్స్ స్కూల్ లో శనివారం ముందస్తు హోలీ సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్రప్రసాద్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రకృతి సిద్ధమైన రంగులతో ఆరోగ్యకరమైన పద్ధతిలో ఆనందంగా హోలీ పండగను జరుపుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు రంగులు చల్లుకొని ఆనంద డోలికల్లో తేలియాడారు. ఈ కార్యక్రమంలో బాలాజీ విద్యా సంస్థల సెక్రెటరీ డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపల్ జ్యోతి, సిఏఓ సురేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎర్త్ అవర్ పై అవగాహన సదస్సు

నర్సంపేట, మార్చి 23, ప్రభాతవార్త



ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) నర్సంపేట వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ అధ్యక్షతన ఎర్త్ అవర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎర్త్ అవర్ విశిష్టత గురించి తెలిపారు. పర్యావరణ సమస్యలు, ప్రమాదాలు మరియు విద్యుత్తు ఆదా ప్రాముఖ్యత అందరికి తెలియడానికి ప్రతి సంవత్సరం ఎర్త్ అవర్ పాటిస్తారని తెలుపుతూ ఈ రోజున ప్రతి ఒక్కరు రాత్రి 8.30 నిముషాల నుండి 9.30 నిమిషాల వరకు ఒక్క గంట పాటు విద్యుత్తు పరికరాలు ఉపయోగించకూడదని తెలిపారు. వృక్షశాస్త్ర విభాగాధిపతి యం. నరేందర్ మాట్లాడుతూ 31.03.2007 నాడు మొదటిసారి సిడ్నీలో ఎర్త్ అవర్ పాటించారని తర్వాత వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్(డబ్ల్యూడబ్ల్యూఎఫ్) వారు ప్రతి ఏటా ఈ రోజున జరుపుకోవాలని ప్రయత్నాలు చేసి నేడు ప్రపంచ వ్యాప్తంగా ఈ రోజును జరుపుకుంటున్నారు అని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డాక్టర్ ఏ. శ్రీనాథ్, వృక్షశాస్త్ర విభాగాధిపతి యం. నరేందర్, టి. రమేష్, యల్. సత్యనారాయణ, డాక్టర్ బి. విష్ణు కుమార్, డాక్టర్ ఐ. శివనాగశ్రీను, యం. సమ్మయ్య, డాక్టర్ జె. లకన్ సింగ్, డాక్టర్. బి. రమేష్, డాక్టర్ జి. ప్రసూన, డాక్టర్ టిజుసుమతి, పి. త్యాగయ్య తో పాటు నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చెన్నారావుపేట, మార్చి 23, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు ఆటంకం కలుగుతుందని విద్యుత్ ఏఈ యోగానంద్ తెలిపారు. మండలంలోని లింగగిరి, పాపయ్యపేట విద్యుత్ ఉపకేంద్రాల పరిధిలోని ఫీడర్లలో పలు లైన్లలో విద్యుద్దీకరణ మరమ్మత్తు పనులు ఉన్నాయన్నారు. ఉదయం 8.30 గంటల నుండి 10.30 గంటల వరకు సరఫరా నిలిచిపోతున్నందున ప్రజలు, విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

## గర్భిణీలు పౌష్టిక ఆహారం తీసుకోవాలి

దుగ్గొండి, మార్చి 23, ప్రభాతవార్త



గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారం తీసుకుంటే జన్మనించే పాపలు ఆరోగ్యవంతంగా జన్మిస్తారని అంగన్ వాడి సూపర్వైజర్ జయరాణి అన్నారు. మండల కేంద్రంలో శనివారం పోషన్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలింతలు గర్భినీ స్త్రీలు చిరుధాన్యాలు, ఆకుకూరలు తీసుకుంటే ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. పిల్లలకు చిరుధాన్యాలు తీసుకుంటే ఆరోగ్యవంతంగా ఎదుగుదల ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్స్ శ్రీదేవి, చంద్రకళ, జమున, నిర్మల, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరం

నర్సంపేట, మార్చి 23, ప్రభాతవార్త

నర్సంపేట మండలంలోని దాసరిపల్లి గ్రామంలో ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగినది. ఈ కార్యక్రమం పశువైద్యాధికారి డా. విద్యా(బానోజుపేట డివి) వారి యొక్క సిబ్బంది విఎల్ఓ సత్యనారాయణ(గురిజాల) ఓఎస్. అన్వేష్(గురిజాల) లక్నెపల్లి గోపాలమిత్ర బి. మధుకర్, కమ్మపల్లి గోపాలమిత్ర పెండ్యాల సురేందర్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా జె. డి. బాలకృష్ణ రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు సుదగాని ఓదేలు, పోతరాజు కుమారస్వామి, వెలకిరెడ్డి జనార్ధన్ రెడ్డి, సంకటి గణపతి, తిరుపతిరెడ్డి, కారె చెరాలు, వల్లాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## క్షయ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలి

-వైద్యాధికారి సరోజ

చెన్నారావుపేట, మార్చి 23, ప్రభాతవార్త



ప్రజల నిర్లక్ష్యంతో క్షయ వ్యాధి ప్రాణాంతకం అవుతుందని వైద్యాధికారి సరోజ అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం కల్పిస్తూ వ్యాధి లక్షణాల గురించి వివరించారు. ఈ సందర్భంగా రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవడం మరియు బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే దగ్గరలోని ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లి తేమట పరీక్ష చేయించుకోవాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ అయ్యిన వారు ప్రభుత్వం ఉచితంగా అందించే చికిత్స క్రమం తప్పకుండా తీసుకోవాలని మరియు వ్యాధిగ్రస్తులకు నిక్షయ్ పోషణ యోజన పథకం కింద ప్రతినెల రూపాయలు 5 వందలను పోషక ఆహారం తీసుకోవటానికి ఉపయోగించుకోవాలని అన్నారు. ఇట్టి భత్యం చికిత్స పూర్తి కాలం వరకు అందిస్తారని తెలియజేశారు. ఆ తరువాత సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఓ వెంకటేశ్వరరావు, సూపర్ వైజర్లు రమేష్, సువార్త, స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్ స్వరూపరాణి, హేమలత, ఫార్మసిస్ట్ లీలరాణి, హెల్త్ అసిస్టెంట్లు శివాజీ, వెంకట్ రెడ్డి, లింగమూర్తి పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

ఖానాపురం, మార్చి 23, ప్రభాతవార్త



మండలంలోని బుదరావుపేట సమీపంలో శుక్రవారం సాయంత్రం లారీ ఢీకొని గేదెల కాపరికి యాపచెట్లు నాగులు(25)కు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతిచెందినట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు. మృతుని యజమాని షేరు శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సింగరేణి కార్మికులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

భూపాలపల్లి, మార్చి23, (ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గని ఆవరణలో శనివారం సింగరేణి కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లను ఆత్మీయత సేవా సొసైటి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఆత్మీయత సేవా సొసైటి అధ్యక్షులు బయ్యన మహేందర్ తల్లిదండ్రులు కీర్తిశేషులు యశోదపోచయ్య జ్ఞాపకార్థం సుమారు 600 మంది కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. అండర్ మేనేజర్లు పూర్ణచందర్, శశిధర్, హెడ్ ఓవర్‌మెన్ వెంకటేశ్వర్లు, రఘుపతిరెడ్డి, నరేష్, అజయ్, సొసైటి సభ్యులు బయ్యన మహేందర్, మాటూరి క్రాంతికుమార్, పాదం కుమారస్వామి, బండి శ్రీనివాస్, సాయి, వర్ధికసాయి, సుహీరాసాయి పాల్గొన్నారు.

## ఎస్ఆర్ డిజి పాఠశాలలో ముందస్తు హోలి సంబరాలు

భూపాలపల్లి, మార్చి23, (ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని ఎస్ఆర్ డిజి పాఠశాలలో ముందస్తుగా హోలి సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా పాఠశాల ప్రిన్సిపాల్ దిడ్డి సంజయ్‌కుమార్ హాజరై హోలి పర్వదినం విశిష్టతను వివరించారు. దేశ వ్యాప్తంగా హోలి పండుగ సందర్భంగా కుల, మత, వర్ణ, జాతి బేధం లేకుండా ఒకరికొకరు ఆనందంతో సహజ సిద్ధమైన రంగులు పూసుకొని శుభాకాంక్షలు తెలుపుకుంటారని అన్నారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు రంగులు చల్లుకొని సంబరాలు జరుపుకున్నారు.

## కొమ్మాల జాతరను శాంతియుతంగా జరుపుకోవాలి

దుగ్గొండి, మార్చి 23, (ప్రభాతవార్త



కొమ్మాల జాతరను శాంతియుతంగా జరుపుకోవాలని నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో కనిష్క ఫంక్షన్‌హాల్‌లో శనివారం కొమ్మాల జాతరపై రాజకీయ నాయకులకు అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను పాటించాలన్నారు. రాజకీయ ఘర్షణలు జరగకుండా చూసుకోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో కొమ్మాల జాతరకు వెళ్లాలన్నారు. ఈ నెల 25న జరిగే కొమ్మాల జాతరకు రాజకీయ నాయకులు సహకరించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా జాతర ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సొఐలు రాజగోపాల్, రమణమూర్తి, చంద్రమోహన్, ఎస్ఐలు పరమేష్, రఘుపతి, అరుణ్‌కుమార్, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## పొదుపు చేయడం అలవర్చుకోవాలి

దుగ్గొండి, మార్చి 23, (ప్రభాతవార్త

నెలలో సంపాదించిన సంపాదనను ఒక రోజు పొదుపు చేసుకుంటే వృద్దాప్యంలో ఆనందంగా జీవించవచ్చని సహకార వికాస సంస్థ అధ్యక్షురాలు కాసర్ల జయప్రద అన్నారు. మండల కేంద్రంలో పురుషుల పొదుపు సమితి 11వ వార్షిక మహాసభ శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పురుషుల సంఘంలో సభ్యత్వం పొంది తక్కువ వడ్డీతో రుణాలను పొందాలన్నారు. సంఘలను బలోపేతం చేసేవిధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఉస్మాన్, కందికొండ రవీందర్, కందుల శ్రీనివాస్, గంగిడి రాజిరెడ్డి, పోలోజు లింగమూర్తి, కడివెండి సత్యనారాయణ, పెద్దిరెడ్డి మహేందర్‌రెడ్డి, ముదురుకోల నర్సయ్య, రాయరాకుల రమేష్, మోకిడె బాబురావు, వేముపల్లి బాబు, పోలోజు రమణాచారి పాల్గొన్నారు.

## అజ్మీరా సీతారామ్ నాయక్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలి

నర్సంపేట. మార్చి 23,(ప్రభాతవార్త



మహబూబాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అజ్మీర సీతారామ్‌నాయక్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి నర్సంపేట నియోజకవర్గ చేరికల కమిటీ కన్వీనర్ డా.గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి అన్నారు. నర్సంపేట మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి అధ్యక్షతన ఇటుకాలపల్లి గ్రామ మాజీ వార్డు మెంబర్ తాళ్ళపల్లి రాము ఆధ్వర్యంలో గర్ధందుల రవి, బర్ల సాయిలు, సోనబోయిన చేరాలు, సోనబోయిన ప్రేమ్‌కుమార్‌లకు బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాణా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి మారుమూల ప్రాంతాలకు వెళ్లాలంటే మళ్లీ నరేంద్రమోడీనే ప్రధాన మంత్రి కావాలన్నారు. ఈ రాబోయే ఎన్నికల్లో నరేంద్రమోడీ గెలుపుకై ప్రతి ఒక్క యువకుడు సైనికుల్లాగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల అధ్యక్షులు గంగిడి మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కేశబోయిన నరేష్, నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి తడుక వినయ్, నర్సంపేట పట్టణ బిజెవైఎం అధ్యక్షులు అచ్చ దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరా నిరంతరం కొనసాగాలి

చెన్నారావుపేట, మార్చి 23, (ప్రభాతవార్త

వేసవికాలంలో మంచినీటి సరఫరా నిరంతరం కొనసాగాలని ఎంపిడివో గోవిందరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో



మంచినీటి సరఫరాపై శనివారం సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఇందుకు మిషన్ భగీరథ డిప్యూటీ ఈఈ ప్రదీప్, ఏఈ, ఇంచార్జి డీఈ మంగిన్యనాయక్, ఎంపివో శ్రీధర్ రాజుల సమక్షంలో సమీక్ష కొనసాగించారు. గ్రామాల వారిగా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ నిరసరఫరాను పర్యవేక్షించాలన్నారు. ఎలాంటి లీకేజీలు అసంపూర్తి పనులు ఉన్నా వెంటనే పూర్తి చేయాలన్నారు. త్రాగునీటి సరఫరాపై నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. అలాగే మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరా అధికారులు సైతం పర్యవేక్షణ కొనసాగించాలన్నారు. అనంతరం గ్రామాల వారిగా నీటి పరీక్షల కోసం క్లోరోస్కోప్ పరీక్షా యంత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ మారే వారు పదవులకు రాజీనామా చేసి వెళ్లాలి

**-బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ బండి రమేష్ గౌడ్**

పరకాల, మార్చి 23, (ప్రభాతవార్త

పరకాల నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని వీడేవారు తమ పదవులకు రాజీనామా చేసి ఏ పార్టీలోనైనా చేరవచ్చని పరకాల బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ బండి రమేష్ గౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరకాల పట్టణంలో గల ప్రజాప్రతినిధులు ఏ పార్టీకి వెళ్లిన తమకు అభ్యంతరం లేదని కాకపోతే వారు తమ పదవులకు రాజీనామా చేసి వెళ్లాలని ఆయన అన్నారు.పరకాల పట్టణంలో ఎవరు ఎక్కడికి వెళ్లినా తమకు అభ్యంతరం లేదని ఇప్పటికే కొంతమంది పార్టీని వీడేందుకు సన్నద్ధం అవుతున్నట్లు తెలిసిందని వారిని పదవులకు రాజీనామా చేసి వెళితే హుందాగా ఉంటుందని అన్నారు.అధికారంలో ఉన్నప్పుడు పదవులు అనుభవించి అధికారం కోల్పోగానే పార్టీని వీడుతాం అని అనటం సంబంధిత నాయకుల విజ్ఞతకే వదిలి వేస్తున్నట్లు తెలిపారు.ఎన్నికలు ఎల్లప్పుడు ఉండవని మనుషులు మనసులు ఎల్లప్పుడు ఉంటారని ఆయన పేర్కొన్నారు.10 సంవత్సరాల పాటు తెలంగాణను పాలించిన బిఆర్ఎస్ పార్టీకి ప్రజలలో కొంత వ్యతిరేకత ఏర్పడిన మాట వాస్తవం అని ఈ విషయంలో పార్టీ అంతర్గతంగా చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు.పార్టీ క్లిష్ట సమయంలో ఉన్నప్పుడు పార్టీని వీడే వారు తమకు పార్టీ ఇచ్చిన మర్యాదను గుర్తు చేసుకోవాలని అన్నారు.పోరాడి సాధించిన తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చిన ఘనత బిఆర్ఎస్ కేసీఆర్‌ది అని ఏది ఏమైనా ప్రజా తీర్పును శిరసావహించాల్సిందేనని అన్నారు.పార్టీ నుండి ఇతర పార్టీలోకి వెళ్లేవారు తమ పదవులకు రాజీనామా చేసి వేరే పార్టీలో చేరితే సబబుగా ఉంటుందని తెలిపారు.

## జయశంకర్ వార్త

## ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలు

భూపాలపల్లి రూరల్, మార్చి 23:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర డిగ్రీ కళాశాలలో భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలను ఎన్ఎస్‌యూఐ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు భట్టు కరుణాకర్ మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో భగత్‌సింగ్ పాత్ర చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. మట్టెవాడ సురేష్, అఖిల్, తిలక్ చారి, అజయ్, రాజు, ప్రేమ్, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ వర్ధంతి

మొగుళ్ళపల్లి,మార్చి23,(ప్రభాతవార్త



మండల కేంద్రంలో యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ ఆధ్వర్యంలో శనివారం భగత్ సింగ్ 93 వ వర్ధంతిని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు హాజరై భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చంద్రమొగిళి, చంద్రబోస్,నిమ్మల ఒదెలు,రాజయ్య,మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి

భూపాలపల్లి, మార్చి23, (ప్రభాతవార్త



స్వాతంత్ర్య పోరాట యోధుడు భగత్‌సింగ్‌కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని ఏఐఎస్ఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి నేరేళ్ల జోసఫ్ డిమాండ్ చేశారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రావినారాయణరెడ్డి భవన్‌లో ఏఐఎస్ఎఫ్ నాయకులు భగత్‌సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట యోధుడు భగత్‌సింగ్ వర్ధంతి, జయంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని కోరారు. స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ వారిని ఎదిరించి వీరమరణం పొందిన గొప్ప దేశ భక్తుడని కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం భగత్‌సింగ్ విగ్రహంను ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని, ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని కోరారు. భగత్‌సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్‌ను ఏర్పాటు చేయాలని, భగత్‌సింగ్ జీవిత చరిత్ర ఆశయాలు నేటి తరాలకు కొనసాగించాలన్నారు. జిల్లా అధ్యక్షుడు ఆరబోయిన వెంకటేష్, నాయకులు సముద్రాల శ్యాం, క్రాంతి, బల్లెం రాజ్‌కుమార్, చందన, పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వ్యక్తి మృతి

ఖానాపురం, మార్చి 23, (ప్రభాతవార్త

ఒంటరి తనాన్ని భరించలేక మనస్థాపానికి గురై వ్యక్తి ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఇదే గ్రామానికి చెందిన బాదారావు వెంకన్న గేదెల కాపరిగా ఉంటూ జీవితాన్ని కొనసాగించేవాడని గత కొన్ని సంవత్సరాల క్రితం భార్య భర్తల మనస్పర్ధల వల్ల భార్య పుట్టింటికి వెళ్లిపోవడంతో ఒక్కడే ఒంటరిగా ఉంటూ మధ్యానికి బానిసై పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ రెండు రోజుల క్రితం ఇంట్లో ఉరివేసుకొని మృతిచెందాడు. చుట్టు పక్కల వాళ్లు ఇంట్లో నుంచి దుర్వాసన వస్తుందని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడికి చేరుకొని చూడగా వెంకన్న ఉరి వేసుకొని మృతిచెందినట్లు తెలిపారు. మృతుని తల్లి సత్తెమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు.

# పార్లమెంట్ ఎన్నికలపై ఎస్టిసెల్ ఇంచార్జ్‌లతో సమీక్షా సమావేశం

-పార్లమెంట్ అభ్యర్థి బలరాంనాయక్

గెలుపుకోసం పనిచేయాలి

మహబూబాబాద్,మార్చి23,ప్రభాతవార్త



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని టిపిసిసి రాష్ట్ర ఇంచార్జ్ దీపాదాస్‌మున్షి అన్నారు. శనివారం హైద్రాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆదివాసి కాంగ్రెస్ వైస్‌చైర్మన్, టిపిసిసి ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఎస్టిసెల్ నియోజకవర్గస్థాయి ఇంచార్జ్‌లతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆమె దిశానిర్దేశం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మీరు ఎలా కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని ఇప్పుడు అదేవిధంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఎవరికి వారే ఎన్నికల్లో పోటీచేస్తున్నట్లు అనుకొని పార్టీని విజయతీరాలకు చేర్చాలన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ ఇంచార్జ్ గుగులోతు వెంకట్‌నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ పార్లమెం ట్‌లో గ్రౌండ్‌వర్క్‌తో పనిచేస్తామని కాంగ్రెస్‌పార్టీ గెలుపులో కీలకభూమిక పోషిస్తామని అన్నారు. ప్రతి గ్రామగ్రామాన తిరిగి కాంగ్రెస్‌పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామిలన్ని ఇంటింటికి తిరిగి ప్రజల్లో అవగాహన కల్పిస్తామ న్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గతంలో మంత్రిగా ఉన్నప్పుడు వారు చేసిన అభివృద్ధి పనులను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి అర్థమయ్యే రీతిలో వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిక్షపతినాయక్, శంకర్‌నాయక్, రఘునాయక్, నారాయణసింగ్‌నాయక్, 17 జిల్లాల ఎస్టిసెల్ ఇంచార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## తాగునీటి నివారణకు చర్యలు చేపట్టాలి

మరిపెడ,మార్చి23,ప్రభాతవార్త



మండలంలో త్రాగునీటి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సిపిఐ ఎం మండల కార్యదర్శి దుండి వీరన్న అధికారులను కోరారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మరిపెడ మండలంలో 44గ్రామపంచాయతీలు, మున్సిపాలిటి పరిధిలో 15వార్డులు ఉన్నాయని తెలిపారు. 125హెబిటేషన్ పరిధిలో 133 ఓహెచ్‌ఎస్‌ఆర్‌లు ఉన్నాయన్నారు. ఈ పరిధిలో గత కొంతకాలంగా మిషన్ భగీరథ త్రాగునీరు సక్రమంగా అందడంలేదని పలు గ్రామాల నుండి పిర్యాదులు వస్తున్నాయన్నారు. అంతేగాక గిరిజన తండాలలో త్రాగునీటి కొరత ఏర్పడి వ్యవసాయ బావుల నుండి తెచ్చుకుందామన్నా బావులు అడుగంటిపోతున్నాయన్నారు. మిషన్‌భగీరథ నుండి రావాల్సిన త్రాగునీరు పాలేరు రిజర్వాయర్ నీటి కొరత ఉండడంతో త్రాగునీరు మారుమూల ప్రాంతాలకు అందడం లేదన్నారు. త్రాగునీటి కొరత ఉన్న ప్రాంతాలలో ప్రత్యమ్నాయ మార్గాల ద్వారా ప్రజల దహార్తిని తీర్చాలని కోరారు. లేనియెడల దశలవారిగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు.

## భగత్‌సింగ్ ఆశయాలతో ముందుకెళ్లాలి

-జమాండ్లపల్లి పాఠశాల హెచ్.ఎం గుగులోతు కిషన్‌నాయక్

మహబూబాబాద్,మార్చి23,ప్రభాతవార్త



నేటి యువత భగత్‌సింగ్ స్ఫూర్తితో ముందుకెళ్లాలని జమాండ్లపల్లి ఎంపిపిఎస్ పాఠశాల హెచ్.ఎం గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. శనివారం భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని పాఠశాలలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాడు బ్రిటిష్ అధికారులకు ఎదురొడ్డి పోరాడి వారి గుండెల్లో రైళ్లు పరిగేత్తించాడన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను బ్రిటిష్ పాలకులు ఉరితీశారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిహెచ్‌ఎస్ హెచ్.ఎం సమ్మెట వెంకటేశ్వర్లు, అమ్మ ఆదర్శపాఠశాల చైర్‌పర్సన్ డి.ఉమ, ఉపాధ్యాయులు బ్రహ్మం, ప్రభావతిదేవి, మంగేష్, మంజుల, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌ని ఉపయోగించుకుంటుంది

-సిపియం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మార్చి23,ప్రభాతవార్త




కేంద్రంలో ఉన్న అధికార బిజెపి ప్రభుత్వం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌ను ఉపయోగించుకొని ప్రతిపక్షాలపై దాడులు నిర్వహిస్తుందని సిపియం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. శనివారం సిపియం పార్టీ ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధంచేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో లోక్‌సభ, ఇతర రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో బిజెపి నేతృత్వంలోని ఎన్డియే ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలని 400సీట్లను లక్ష్యంగా పెట్టుకొని ప్రతిపక్ష పార్టీల నేతలపై ఈడిని ఉపయోగిస్తూ దాడులు నిర్వహిస్తుందన్నారు. లిక్కర్ స్కామ్‌లో ఇప్పటికే కేజ్రివాల్‌సహా పలువురి నేతలను అరెస్ట్ చేశారన్నారు. లిక్కర్ పాలసీ కేసులో ఏపాత్రలేని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రివాల్‌ను అరెస్ట్ చేయడం దుర్మార్గం అన్నారు. మోడీ హటావో-దేశ్ బచావో బిజెపి విభజన రాజకీయాల్లో సిగ్గుచేటని దేశంలోని రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తుందన్నారు. రాజ్యాంగ పరంగా ఎన్నికల్లో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వాలను కూలగొట్టి ఎన్నికల్లో లబ్ధిపొందాలని చూస్తున్నా బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేదావులు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కార్యవర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య, అల్లి శ్రీనివాస్‌రెడ్డి, రావుల రాజు, నాగన్న, తోట శ్రీనివాస్, బూర్గుల లక్ష్మణ్, బానోతు బాబు, మోతిలాల్, ప్రకాష్, భద్రజి, శ్రీను, వీరేశ్, రాజేష్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినిల ప్రతిభ

మరిపెడ,మార్చి23,ప్రభాతవార్త



ఈ నెల 22న వర్దన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి అర్థశాస్త్రం విభాగంలో నిర్వహించిన క్విజ్‌పోటీలో మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని ప్రతిభ కనబర్చి తృతీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.కవిత మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు గ్రామీణ ప్రాంత విద్యార్థులలో ప్రతిభా పాటవాలు ఉంటాయని ఈ పోటీల ద్వారా తెలిసిపోయిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని కళాశాలకు జిల్లా, రాష్ట్రస్థాయిలో పేరుప్రఖ్యాతలు తీసుకరావాలని కోరారు. బహుమతి సాదించిన విద్యార్థులు గ్రీష్మిక, మైనా, ప్రత్యూష, అర్థశాస్త్ర అద్యాపకులు డాక్టర్ పవన్‌కుమార్‌ను ప్రత్యేకంగా ప్రిన్సిపాల్ అభినంది ంచారు. కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ ఏజే రామారావు, అద్యాపక బృందం, నాన్‌టిచింగ్ స్టాఫ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ ఇంచార్జ్ తహశీల్దారుగా దామల్ల సుజాత

మహబూబాబాద్,మార్చి23,ప్రభాతవార్త



మహబూబాబాద్ ఇంచార్జ్ సబ్‌రిజిస్టర్‌గా దామల్ల సుజాత శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇక్కడ పనిచేసిన సబ్‌రిజిస్టర్ తస్లిమా అవినీతి కేసులో ఎసిబి అధికారులకు చిక్కడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ములుగులో సబ్‌రిజిస్టర్‌గా చేస్తున్న దామల్ల సుజాత మహబూబాబాద్ ఇంచార్జ్ సబ్‌రిజిస్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

## కొనసాగుతున్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

మహబూబాబాద్,మార్చి23,ప్రభాతవార్త



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని అనంతాద్రి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడువరోజు స్వామి వారికి, అమ్మవారికి ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 9గంటలకు నిత్యావావనం, లక్ష్మినారాయణ ఇష్టి, నిత్యపూర్ణహుతి, బలిహరణ నిర్వహించారు. నివేదన, వేదవిన్నపం, తీర్థప్రసాద గోష్టి నిర్వహించారు. సాయంత్రం 6గంటలకు విష్ణు సహస్రనామ స్తోత్రపారాయణం, చతుస్థానార్చన, నిత్యాహవనం, నిత్య పూర్ణాహుతి, శేష వాహనసేవ, తెప్పోత్సవం, నివేదన, బలిహారణ, వేదవిన్నపం, తీర్థప్రసాద గోష్టి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతాద్రి ఆలయ ట్రస్టి నూకల రామచంద్రారెడ్డి దంపతులు, నాయిని ప్రభాకర్‌రెడ్డి దంపతులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

కురవి,మార్చి23,ప్రభాతవార్త

భగత్‌సింగ్ స్ఫూర్తితో నేటి యువత ఉద్యమించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా శనివారం మండలపార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులుఅర్పించారు. ఈ సందర్భంగా భారతావని స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదంపై సోషలిస్టు భావజాలంతో విరోచిత పోరాంట సలిపిన విప్లవ వీరకిశోరం భగత్‌సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, తురక రమేష్, దూదికట్ల సారయ్య, నాగేశ్వర్‌రావు, బొల్లం అనిల్, విజయ్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.




## ఫిల్టర్‌బెడ్‌ను తనిఖీ చేసిన అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్‌టోప్పో

మహబూబాబాద్,మార్చి23,ప్రభాతవార్త



మున్సిపాలిటి పరిధిలోని ఏటిగడ్డ ఫిల్టర్‌బెడ్‌ను శనివారం జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్‌టోప్పో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ పరిధి, గ్రామాలలో త్రాగునీటి సమస్య లేకుండా పక్కా ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిల్లాల్లో ఇప్పటికే పలు దఫాల్లో త్రాగునీటిపై సంబందిత అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి అధికారులకు తగు ఆదేశాలు, సూచనలు జారీ చేశామని పలు విద్యాసంస్థల పరిధిలోని హాస్టళ్లలో త్రాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసకుంటున్నామన్నారు. ఈ తనిఖిల్లో మున్సిపల్ కమిషనర్ రవీందర్, డిఈ ఉపేందర్, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ.సురేందర్, డిఈ స్వామిదాస్, ఎంపిడివో రేవతి, ఏఈ నిశాంత్ తదితరులు ఉన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అక్షరాభ్యాసం

**-సిడిపిఓ హైమావతి....**

తొర్రూరు,మార్చి 23,(ప్రభాతవార్త)

తొర్రూరు మండలంలోని ఫత్తేపురం ఐసిడిఎస్ మాటేడు సెక్టర్ ఆధ్వర్యంలో శనివారం సూపర్వైజర్ జలగం సునీత ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సిడిపిఓ హైమావతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు రక్తహీనత కలిగినటువంటి పిల్లలకు పోషక విలువలు గుడ్లు,పాలు,తృణ ధాన్యాలు రోజువారి ఆహారంలో కచ్చితంగా తీసుకోవాలని సూచించారు.వాటి వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలియజేశారు.తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు.గర్భవతులు ప్రతినెలా అంగన్వాడి సెంటర్లో బరువు చూసుకోవాలని పిల్లల ఎదుగుదల గురించి అవగాహన కల్పించారు.అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసం చేశారు.ప్రభుత్వం అందించే పౌష్టికాహారం పిల్లలకు గర్భిణీ స్త్రీలకు అందించి ఐదు సంవత్సరాలు గడిచిన తర్వాత ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు శైలజ,పద్మ,జ్యోతి,ప్రసన్న,సుభద్ర తదితరులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్,రాజ్ గురులను ఆదర్శంగా తీసుకోవాలి

తొర్రూరు,మార్చి 23,(ప్రభాతవార్త)

స్వాతంత్ర్య పోరాట యోధులు భగత్ సింగ్,రాజ్‌గురు,సుఖ్‌దేవ్ లను యువత ఆదర్శంగా తీసుకోవాలని తొర్రూరు అర్బన్ బిజెపి శాఖ అధ్యక్షులు అలిసేరి రవిబాబు అన్నారు.అర్బన్ బిజెపి శాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో స్వాతంత్ర్య పోరాట యోధుల చిత్రపటాలకు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తొర్రూరు మున్సిపల్ 15వ వార్డు కౌన్సిలర్,జిల్లా బిజెపి కార్యదర్శికొలుపుల శంకర్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో అమరులైన సుఖ్‌దేవ్,భగత్ సింగ్,రాజ్ గురులను నేటి యువత వారిని స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగు జాడల్లో నడవాలని కోరారు.స్వాతంత్ర్య పోరాటంలో దేశం కోసం వారు ప్రాణాలు అర్పించడం గర్వించదగినదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు రూరల్ మండల అధ్యక్షులు కస్తూరి పులేందర్,ప్రధాన కార్యదర్శి కొండ యాకన్న,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గుండా సురేష్ బీజేపీ జిల్లా మాజీ కార్యదర్శి రచ్చ కుమార్,తొర్రూరు అర్బన్ మున్సిపల్ శాఖ ప్రధాన కార్యదర్శులు జలగం రవీందర్,మూల చంద్రశేఖర్ బీజేపీ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు వి.రవితేజ,దేవరకొండ విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## బ్రాహ్మణీయ పాసిజానికి వ్యతిరేకంగా ఉద్యమించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

కొత్తగూడ మార్చి 23 (ప్రభాతవార్త)




దేశంలో బ్రాహ్మణీయ పాసిజానికి వ్యతిరేకంగా మోడి తీసుకొస్తున్న సంస్కరణలకు వ్యతిరేకంగా యువకులు ప్రజలు ఉద్య మించాల ని,ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బూర్క వెంకటయ్య పిలుపునిచ్చారు.శనివారం మండల కేంద్రంలోని పాలడుగు కృష్ణ స్మారక భవనంలో పిడిఎస్‌యు,పివైఎల్ కొత్తగూడ మండల కార్యవర్గం ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వెంకటయ్య,పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ శ్రీశైలం మాట్లాడుతూ దేశం కోసం నూనూగు మీసాల వయసులో దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ఉరికంభాన్ని ముద్దాడిన విప్లవ వీరకిపోరం అని కొనియాడారు.భగత్ సింగ్,రాజగురువు,సుకదేవులు బ్రిటీష్ ప్రభుత్వానికి ముచ్చెమటలు పట్టించిన వీరులని అన్నారు. సిబిఐ పేరుతో దాడులు చేస్తూ రాష్ట్రాలలో ఉన్న బిజెపి వ్యతిరేక వ్యక్తుల ప్రజా ఉద్యమ నాయకులపై దాడులు నిర్వహిస్తూ భయానక వాతావర్ణం నెలకొల్పుతూ తిరిగి అధికారంలోకి రావడానికి పన్నాగాలు పన్నుతున్నదని ఆరోపించారు.వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న రైతాంగం మీద ఉక్కు పాదం మోపడం సిగ్గుచేగని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకురాలు ఆగబోయిన నర్సక్క,సిపిఐ ఎంఎల్ నాయకులు దేవులపల్లి మంగన్న,లక్ష్మయ్య,వెంకన్న,పిన్నింటి నారాయణరెడ్డి,స్వప్న,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## ఆర్డీవో కార్యాలయం ముందు అఖిల భారత రైతుకూలీ సంఘం ధర్నా

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 23 (ప్రభాతవార్త)

సాగర్ ఎడమకాలువ కింద పంటలేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య అన్నారు. శనివారంరైతుల సమస్యలు తీర్చాలంటూ ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గవ్యాప్తంగా వేలాదిమంది రైతులు బోర్లు, బావులు, చెరువుల కింద వరి, ఇతర పంటలు సేద్యం చేశారని, పొలాలు పొట్టదశలో ఉన్న సమయంలో ఒక వారంరోజులు నీటిని విడుదల చేయాలన్నారు. ఎంతోమంది రైతులు సేద్యం చేసిన పంట పొలాలు ఎండిపోయాయని, ఎండిపోయిన పంట పొలాల కు నష్ట పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు. నష్టపోయిన రైతుకు ఎకరానికి రూ.25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెవిన్యూ, వ్యవసాయ అధికారులు నష్టపోయిన రైతుల వివరాలను నమోదుచేసి ప్రభుత్వానికి పంపించడం ద్వారా వారిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతుకూలీ సంఘం డివిజన్ అధ్యక్షులు మేకల కనకారావు, నాయకులు అంబటి వెంకటయ్య, అంజయ్య, సాంబయ్య, లఘపతి, నగేష్, వెంకటి, సైదులు, వెంకటేశ్వర్లు, శ్రీను ముత్తయ్య, సైదా, రమేష్ పాల్గొన్నారు.




# తొర్రూరు వార్త

## జిల్లా సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద పోలీసుల ముమ్మర తనిఖీలు

నేరేడుచర్లటౌన్ మార్చి 23 (ప్రభాతవార్త)

రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సూర్యాపేట, నల్గొండ జిల్లాల సరిహద్దు ప్రాంతమైన నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు ముమ్మరతనిఖీలు నిర్వహిస్తున్నారు. నేరేడుచర్ల పోలీస్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ మురళిచారి ఆధ్వర్యంలో మిర్యాలగూడ- కోదాడ రహదారిపై ఎన్నికల సందర్భంగా ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటుచేసి ఈ రహదారి గుండా వచ్చీ పోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. డబ్బు, మద్యం, బంగారం తదితరాలు నిబంధనల కు విరుద్ధంగా తరలించకుండా ప్రతినిత్యం వాహనాలను తనిఖీలు చేస్తున్నారు.

## ఘనంగా స్వాతంత్ర పోరాట యోధుల వర్ధంతి

నేరేడుచర్లటౌన్ మార్చి 23 (ప్రభాతవార్త)



భారత స్వాతంత్ర పోరాట యోధులు సర్దార్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతిని నేరేడుచర్లలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారిచిత్రపటాలకు పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. అన ంత రం ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం నూనూగు మీసాల యవ్వనదశలోనే ఉరికొయ్యను ముద్దాడిన త్యాగశీలురు అని ఆనాడు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్, అల్లూరి సీతారామరాజు, సుభాష్ చంద్రబోస్ లాంటి వీరులు చేసిన వీరోచిత పోరాటం వల్లనే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని, వారి త్యాగాలు అజరామరంఅని వారి త్యాగాలను బలిదానాలను స్మరించుకోవాలని ఆయన అన్నారు. ఎందరో త్యాగధనులు చేసిన అసమాన పోరాటాల వల్లనే దేశానికి స్వాత ంత్ర్యం సిద్ధించినప్పటికీ నేడు ఆ స్వాతంత్ర్య ఫలాలు పేద ప్రజల దరిచేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐటీయుసి మండల అధ్యక్షులు ఊదర వెంకన్న, ఏఐఎస్ఎఫ్ నాయకులు కొమ్మరాజు వెంకట్, బెల్లంకొండ గోవిందుగౌడ్, కుంటిగొర్ల శ్రీకాంత్, మొగరాల శ్రీను, ఎర్ర నాగశేఖర్, చిలకరాజు జానయ్య, మన్నెం జగ్గారావు, సైదులు,మరియు భిక్షంలు పాల్గొన్నారు.

## మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

**..డిపిఓ సురేష్**

పెన్‌పహాడ్,23మార్చి,(ప్రభాతవార్త):

మండలంలోని గ్రామాలలో వేసవిలో ప్రజలకు ఎదురవుతునన మంచినీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక అధికారులు శ్రద్ధ తీసుకుని తగిన చర్యలు చేపట్టాలని జిల్లా పం చాయతీ అధికారి సురేష్ కుమార్ అన్నారు.శనివారం మం డల కేంద్రంలో మంచినీటి సరఫరాకు ఎదురవుతున్న సమస్యలను నేరుగా పరిశీలించి పైప్ లైన్ల వద్ద లీకేజీలను గ్రామ పంచాయతీ సిబ్బంది చేత రిపేర్ చేయించి అనంతరం గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు.పారిశుధ్య సమస్య లేకుండా చూడాలన్నారు. అదేవిదంగా ఎంపిడివో కార్యాలయాన్ని సందర్శించి కంప్యూటర్ ఆపరేటర్ల పని తీరు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జె.వెంకటేశ్వర్‌రావు, పంచాయతీ కార్యదర్శి శివ నాయక్,గ్రామ పంచాయతీ సిబ్బంది ,ఎంపిడివో కార్యాలయ ఆపరేటర్లు,తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ కిరణ్ మృతి కార్మిక రంగానికి తీరని లోటు

## - ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్

నేరేడుచర్లటౌన్ మార్చి 23 (ప్రభాతవార్త)

ఐఎఫ్‌టియు రాష్ట్ర కమిటి నాయకులు, ఆటోయూనియన్ అధ్యక్షులు కామ్రేడ్ కిరణ్ క్యాన్సర్‌తో బాధపడుతూ రెండు రోజుల క్రితం ఆకస్మికంగా మృతిచెందడం కార్మిక రంగానికి తీరనిలోటని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ అన్నారు. శనివారం నేరేడుచర్లలోని ప్రధాన కూడలి వద్ద కామ్రేడ్ కిరణ్ చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించిన సందర్భంగా మాట్లాడుతూ హైద్రాబాద్‌లో కార్మిక రంగం ఆటోయూనియన్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, ప్రగతినగర్‌లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే దాకా పోరాడారని, ఆ పోరాటంలో కిరణ్ పాత్ర అమోఘమని, ఆ పోరాటం ఫలితం వల్లనే అనేక మంది పేదలకు ఇండ్లు వచ్చాయని పేర్కొన్నారు. అతని మరణం పార్టీకి, కార్మిక రంగానికి తీరనిలోటని అన్నారు. కిరణ్ ఆశయాలతో



ముందుకు వెళ్లామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవయ్య, కృష్ణయ్య, జానీ, బాలసామి, లక్ష్మి, పావని, కోటమ్మ, కావ్య, కర్ణాకర్ తది తరులున్నారు.

# కామ్రేడ్ భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల ఆశయ సాధనకు కృషి చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 23 (ప్రభాతవార్త)

దివంగత కామ్రేడ్ భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల ఆశయ సాధనకు కృషి చేయాలని పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి మాలోతు చందర్‌రావు, పివైఎల్ జిల్లా కార్యదర్శి ధరావత్ రవిలు అన్నారు. హుజూర్‌నగర్‌లోని శ్రామికభవన్‌లో పిడిఎస్‌యు, పివైఎల్‌ల ఆధ్వర్యంలో కామ్రేడ్ భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల 93వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురులు దేశంలో బ్రిటిష్ సామ్రాజ్యవాద దోపిడీకి పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించి అమరులయ్యారన్నారు. నేడు దేశంలో స్వదేశీ పాలకులే దేశ సంపదను కార్పొరేట్ శక్తులలో పెడుతున్నారని అన్నారు. మరొకవైపు దేశంలో బిజెపి పాలనలో ఫాసిజం పెరిగిపోయిందని, విద్యను మొత్తం కాషాయికరణ నేపథ్యంలో నూతన విద్యావిధానం -2020 తీసుకు వచ్చారన్నారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, ప్రశ్నించే గొంతులపై దేశ ద్రోహ చట్టాలను ప్రయోగిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల నేపథ్యంలో సిఏఏ చట్టం తీసుకు వచ్చారని, మోడీ మతోన్మాద, విద్య, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భగత్‌సింగ్ ఉద్యమస్ఫూర్తితో యువత నేడుపోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 30వరకు కామ్రేడ్ భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల వర్ధంతి సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు, పివైఎల్ నాయకులు సింహాద్రి, ఉదయ్, శ్రీను, సంతోష్, మోహన్, వెంకన్న, సిద్ధు, సైదులు, మహేష్ పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన డీఈఓ కే.నారాయణ రెడ్డి

మోటకొండూర్ (ప్రభాతవార్త):

మోటకొండూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మ్యాథమెటిక్స్ (గణితం) జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను డీఈవో కె.నారాయణరెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, వైద్య సిబ్బంది ఉండేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

# మండల ప్రధాన కార్యదర్శిగా ఆలేటి నాగరాజు

మోటకొండూర్ (ప్రభాతవార్త):



మోటకొండూర్ భారతీయ జనతా పార్టీ మోటకొండూర్ మండల ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన ఆలేటి నాగరాజు నియమితులయ్యారు. మండల అధ్యక్షులు తండా కృష్ణ గౌడ్ శనివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి ఆలేటి నాగరాజు మాట్లాడుతూ.. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, అదేవిధంగా భాజపా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలో విస్తృతంగా తీసుకెళ్తానని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అవినీతి కార్యక్రమాలపూవ ప్రజల పక్షాన పోరాడుతానని తెలిపారు. నా ఎన్నికకు సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థి గెలుపు లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎల్లంల శ్రీధర్ రెడ్డి, పల్లా జితేందర్ రెడ్డి, గంగారపు నరేష్, దండు ఉపేందర్, తొడిగల సురేందర్ రెడ్డి, పాశం కృష్ణారెడ్డి, సుల్తాన్, మహేందర్, సతీష్, మల్లం కృష్ణ, భూమండ్ల సతీష్, శనిగరం ప్రదీప్, పూర్మ తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు

మోటకొండూర్ (ప్రభాతవార్త):



మోటకొండూర్ అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి బీరకాయల మధు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ జిల్లా యదాద్రి భువనగిరి సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, ఏఐవైఎఫ్ మండల ఉపాధ్యక్షులు మారబోయిన దేవరాజు, దామెర నరసింహ, జీవిలికపల్లి పాండు, జీవిలికపల్లి గణేష్, రేగు పాండు, మారబోయిన నర్సింలు, బీరకాయల పరిశ్రమలు, బీరకాయలు పోషయ్య, ఎండి.జాంగిర్, మారవైన భాస్కర్, సిద్ధుల కుమారస్వామి, వడ్డబోయిన వెంకటేష్, నాంపల్లి ఇస్తారీ, ఆర్.మల్లేష్, బి.నర్సింలు, మద్రి కుక్కల మహేష్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లెల్ల చిన్నారెడ్డి శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ కార్యదర్శి

ఆలేరు (ప్రభాతవార్త):

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి రాష్ట్ర సెక్రటేరియల్ అంబేద్కర్ భవనంలో మర్యాదపూర్వకంగా శనివారం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు..



# ఘనంగా శ్రీవెంకటేశ్వరుని పల్లకీ సేవలు

మేళ్లచెరువు మార్చి 23 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీగోదా భూనీల సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా పల్లకీసేవ ఉత్సవ కార్య క్రమాలు, అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్‌చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసు దేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థికసహాయం అందజేత

రామన్నపేట, మార్చి23 (ప్రభాతవార్త)



మండలంలోని బోగారం గ్రామానికి చెందిన నిరుపేద అయిన జెల్లా అండాలు గతకొంత కాలంగా అనారోగ్య కారణాలతో బాధపడుతూ శుక్రవారం మృతిచెందింది. గ్రామంలోని ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయికుమార్‌గౌడ్ శనివారం తక్షణ సాయంగా బాధిత కుటుంబానికి 10వేల రూపాయలను అందించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టీ.సి గోగు సత్తయ్య, మాజీ సర్పంచి గంపల రామచంద్రారెడ్డి, రాపోలు బలరాం, కూనూరు రాజు, కదారి దేవుడు, రచ్చ ఆనంద్, జెల్లా యాదగిరి, జెల్లా శ్రీనివాస్, కందగట్ల రాహుల్, జెల్లా రఘురాములు, కోడి పాండు, బొడ్డుపల్లి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల్లోకన్నా రక్తదానం గొప్పది

రామన్నపేట, మార్చి23 (ప్రభాతవార్త)




అన్ని దానాల్లోకన్నా రక్తదానం గొప్పదని లయన్స్‌క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. స్థానిక హిందూ కళాశాలలో శనివారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెఘారక్తదాన శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 18సంవత్సరాలు దాటిన వ్యక్తులు రక్తదానం చేయవచ్చని, ప్రమాదస్థితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడడానికి రక్తదానం అవసరమన్నారు. లయన్స్‌క్లబ్ ద్వారా అనేక సామాజిక, సేవా కార్యక్రమాల్లో ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, గాలయ్య, సూర్యనారాయణ, గోవర్ధనాచారి, భాస్కర్‌రావు, గుత్తా నర్సిరెడ్డి, ఎస్.ఐ మల్లయ్య, ఏ.ఎస్.ఐ సుందరం, అనంతరెడ్డి, యాదిగిరిరెడ్డి పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్

నూతనకల్,23మార్చి,(ప్రభాతవార్త):

మడల పరిధిలోని వెంకెపల్లి గ్రామానికి చెందిన కొమ్ము శ్రీనివాస్ శనివారం ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం పుట్టినరోజు సందర్భంగా హైద్రాబాద్‌లో వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలి

### -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*లింగాలఘణపురం, మార్చి23 ప్రభాతవార్త :*

ప్రజాపాలన పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. శనివారం లింగాలఘణపురం మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ రిజ్వాన్ భాషా పరిశీలించారు. ఈసందర్భంగా సంబంధించిన దస్త్రాలను తనిఖీచేసి సిబ్బందికి తగు సూచనలు చేశారు. అలాగే రికార్డు రూంను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఫారం-6 ఓటర్ల దరఖాస్తుల స్వీకరణ గురించి ఆరా తీశారు. డూప్లికేట్, మరణించిన, డబుల్ ఓటర్లను గుర్తించి తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పూర్తిచేయాలని సిబ్బందికి సూచించారు. అలాగే రికార్డులను డిజిటైజ్‌చేసే విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి ప్రజాపాలన దరఖాస్తుల సవరణ, ఎన్ని దరఖాస్తులు ఆధార్‌తో అనుసంధానం చేశారని, సంబందిత వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈజీఎస్ పనిభృతి గురించి ఆరా తీసి పెండింగ్ పనులన్నీ గడువులోగా పూర్తవ్వాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే గ్రామాల్లో తాగునీరు సమస్య లేకుండా పక్కా ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాల న్నారు.





వేసవికాలం దృష్ట్యా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిరంతరం తాగునీరును అందించాలన్నారు. గ్రామాల్లో ఉన్న చేతిపంపులు, బోర్లు, మంచినీటి బావులు, తదితర వాటర్‌సప్లయ్ వనరుల మరమ్మతులు వెంటనే చేపట్టాలని ఆయన ఆదేశించారు. గ్రామపంచాయతీ పరిధిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈజీఎస్ సానిటేషన్ పనులపై యాక్షన్ ప్లాన్‌లను త్వరగా రూపొందించాలని పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీపై ఆరాతీశారు. అదేవిధంగా విద్యార్థులు స్కూల్ యూనిఫాం కుట్టే పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. తనిఖీలో మండల తహసీల్దార్ వినయలత, ఎంపీడీవో జి.జలేందర్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షాకేంద్రాలు ఆకస్మికంగా తనిఖీ

*మొదటి పేజీ తరువాయి :*

వరంగల్ జిల్లాకేంద్రంలోని పదవ తరగతి పరీక్షల కేంద్రాలను వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. శనివారం వరంగల్‌నగరంలోని కాశిబుగ్గ, నరేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠవాల, ఎల్‌బీనగర్‌లోని లేర్నర్స్ ల్యాండ్‌తోపాటు కేంద్రాలలో సందర్శించి పరీక్ష కేంద్రంలోని మౌలిక వసతులు సరిగా ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలను జిల్లా కలెక్టర్ చీఫ్ సూపరింటెండెంట్‌లను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష రాసే వేళల్లో మాస్‌కాపీలు జరగకుండా ఇన్విజిలేటర్స్ పర్యవేక్షించాలని అన్నారు. పరీక్షకేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు సెల్‌ఫోన్స్ల అనుమతించరాదని, పరీక్ష కేంద్రం దగ్గరలో జిరాక్స్ సెంటర్లు ఉండరాదని, పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ పటిష్టంగా అమలు చేయాలని, సంబంధిత పోలీసు అధికారులకు సూచించారు. పరీక్షకు వచ్చే ప్రతీ విద్యార్థిని క్షుణ్ణంగా



పరిశీలించి పరీక్షా కేంద్రాల్లోకి అనుతించాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. అనంతరం విద్యార్థులకు ఏర్పాటు చేసిన తాగునీరు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు ఇతర సౌకర్యాలు, మెడికల్ క్యాంప్‌లను పరిశీలించి నిరంతరం విద్యుత్ ఉండేలా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, చీఫ్ ఎగ్జామినర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఓమ్ నమ: శివాయా...భూం ఫట్..?

*మొదటి పేజీ తరువాయి :*

పాటు రియల్‌ఎస్టేట్ వ్యాపారిగా అవతారమెత్తి ప్రైవేటు భూములను చౌకగా కొనుగోలు చేస్తూ గత పది సంవత్సరాలు నగర మాజీ ఎమ్మెల్యే అండదండలతో వేల కోట్లకు పడగలెత్తాడు. ప్రైవేటు వ్యక్తుల భూములను కొనుగోలు చేయడమే కాకుండా ప్రభుత్వ భూములపై సదరు వ్యాపారి కన్నేసి ఓరుగల్లు నగరంలోని విలువైన భూములను గత బిఆర్‌ఎస్ రాజకీయ నేతల అండదండలతో బినామీలను పెట్టుకొని అటు రెవిన్యూ అధికారులను ఇటు కూడా కార్పొరేషన్ అధికారులను మచ్చిక చేసుకొని సర్వే నెంబర్లను సైతం మార్చి భూములను కబ్జా చేసే ఘటుడని తనకు పేరుంది. దేశంలోని అనేక రాష్ట్రాలతో పాటు హైదరాబాద్ రాజదానిగా వస్త్ర సామ్రాజ్యాన్ని విస్తరిస్తూనే వందల కోట్ల విలువైన భూములను కాజేస్తూ బిల్డర్‌గా వ్యాపార వేత్తగా అవతారం ఎత్తాడు. ఇతడు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ ఎమ్మెల్యేలకు సరెండర్ అవుతూ తన భూ దందాలను ఏదేచ్చగా కొనసాగిస్తున్నాడనే చర్చ ఓరుగల్లు నగరంలో గత కొన్నేండ్లుగా విన పడుతుంది. ఓరుగల్లు నగరంలోని హంటర్ రోడ్డులోని ప్రైవేటు భూములతో పాటు ప్రభుత్వ భూములను కబ్జా చేశాడనే ఆరోపణలు ఉన్నాయి. నకిలీ డ్యాక్యుమెంట్లను సృష్టించి సబ్ రిజిస్ట్రర్లను బుట్టలో వేసుకొని అనేక ప్రభుత్వ ప్లాట్లను కాజేశారన్న ఆరోపణలను సదరు వ్యాపారి ఎదుర్కొంటున్నాడు. నూతనంగా అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను, మంత్రులను మచ్చిక చేసుకొని తన చీకటి వ్యాపారాన్ని మరింత విస్తరించడానికి తాను కబ్జా చేసిన భూములను కాపాడుకోవడానికి స్థానిక కాంగ్రెస్ నేతలతో ఎమ్మెల్యేలతో, మంత్రులతో సైతం చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. వరంగల్, హన్మకొండ నగరంలోని సదరు వ్యాపారి బాధితులు ఆర్థిక, రాజకీయ అండదండలు ఉన్నాయని తనపై పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి సైతం జంకుతున్నట్లు ఓరుగల్లు నగరంలోని భూబాధితులు కొందరు శనివారం ప్రభాతవార్తతో మొర పెట్టుకున్నారు. కబ్జాలకు పాల్పడుతున్న ఆ బడావ్యాపారిని అధికార పార్టీ అక్కున చేర్చుకుంటుందా...? ఇక చట్టపరమైన చర్యలు సదరు కబ్జాదారునిపై తీసుకుంటుందా... అనే చర్చ నగరంలో జోరందుకుంది. మరేం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

# సీఐ సస్పెన్షన్

### బాలికపై లైంగికదాడి, పోక్సో కేసు..
### రిమాండ్‌కు తరలించిన పోలీసులు
### సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసిన ఐజీ రంగనాథ్

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*



బాలికపై లైంగిక దాడికి యత్నించి ఫోక్సో కేసులో అరెస్టయిన భూపాలపల్లి జిల్లా సైబర్‌క్రైం ఇన్‌స్పెక్టర్ బండారి సంపత్‌కుమార్‌ను సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్-1 ఐజీ ఏవీ రంగనాథ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయనపై శుక్రవారం పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. భద్రత కల్పించాల్సిన పోలీస్ అధికారి బాలికపై లైంగికదాడికి యత్నించినందుకు సంపత్‌పై శాఖా పరమైన చర్యలు తీసుకున్నారు. అతడిని రిమాండ్‌కు తరలించామని పోలీసులు తెలిపారు.

### ఫోన్ ట్యాపింగ్ కేసులో
# ఓరుగల్లులో కుదుపు

*మొదటి పేజీ తరువాయి :*

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు ఓరుగల్లును కుదుపెస్తోంది. భూపాలపల్లి అదనపు ఎస్పీ భుజరంగరావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన ఇంటెలిజెన్స్ పొలిటికల్ వింగ్ అదనపు ఎస్పీగా పనిచేశారు. ప్రణీత్‌రావుతో కలిసి భుజంగరావు, తిరుపతిరావు ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు అధికారులు గుర్తించారు. అలాగే ఈ కేసులో ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుతో పాటు హైదరాబాద్ సిటీ మాజీ టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకృష్ణరావు, ఇంటెలిజెన్స్ మాజీ ఎస్పీ భుజ రంగరావు, అడిషనల్ ఎస్పీ తీరుపతిరావు ఇళ్లలో పోలీసులు తనిఖీ చేప ట్టారు. ప్రస్తుతం ప్రభాకర్‌రావు, రాధాకృష్ణారావు విదేశాల్లో ఉన్నట్లు సమాచారం

# ఓటు హక్కు రామబాణం

*కొత్తగూడ మార్చి 23 ప్రభాతవార్త*



ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు రామభాణం అని,ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకొని ప్రజా నాయకుడిని ఎన్నుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ అన్నారు.ఎన్నికల కోడ్ కొనసాగుతున్న తరుణంలో ప్రజల్లో ఆత్మస్థైర్యం పెపొందించు కోవాలని కేంద్ర బలగాలతో గూడూరు సర్కిల్ పోలీసు కొత్తగూడ, గంగారం మండల కేంద్రాలలో వీదుల గుండా శనివారం ఉదయం పచ్చజెండా ఊపి కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలీస్‌శాఖ అండగా ఉంటుందన్నారు.గత ఎన్నికల్లో ఇబ్బందులు గురిచేసిన వ్యక్తులను గుర్తించి బైడవర్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఎన్.తిరుపతిరావు,గుడూరు సీఐ బాబురావు,ఎస్సై నగేష్,కొత్తగూడ ఎస్సై దిలీప్, గంగారం ఎస్సై రవికుమార్ లతోపాటు పోలీస్ సిబ్బంది,సీఆర్‌పిఎఫ్ పోలీస్ పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షాకేంద్రాన్ని తనిఖీచేసిన కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము ఆధ్వర్యంలో శనివారం స్టేషన్‌ఘన్‌పూర్‌లో గల బాలికల ఉన్నత పాఠశాల పరీక్షాకేంద్రాన్ని కలెక్టర్ రిజ్వాన్ భాషా సందర్శించారు. అదేవిధంగా పదవ తరగతి పరీక్షలలో భాగంగా మూడవ రోజైన శనివారం జిల్లావ్యాప్తంగా 41పరీక్షా కేంద్రాలలో జరిగిన గణితం పరీక్షకు రెగ్యులర్ విద్యార్థులు 6,698మందికి గాను 6,692మంది విద్యార్థులు హాజరుకాగా, ఆరుగురు విద్యార్థులు గైర్హాజరు కాగా. 99.91శాతంగా ఉందని కలెక్టర్‌కు వివరించారు. అలాగే ప్రైవేటు విద్యార్థులు నలుగురు విద్యార్థులకు గాను ముగ్గురు విద్యార్థులు హాజరు కాగా ఒకరు గైర్హాజరైనట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణను ప్రశాంతంగా నిర్వహస్తున్నామన్నారు. ప్రత్యేక తనిఖీ బృందాలు జిల్లా వ్యాప్తంగా 13పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించగా, డీఈవో ఆరు పరీక్షా కేంద్రాలను సందర్శించి పరిశీలించినట్లు తెలియచేశారు. కలెక్టర్ వెంట విద్యాశాఖ అధికారి కె.రాము, అసిస్టెంట్ కమిషనర్ ప్రభుత్వ పరీక్షల విభాగ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### మహబూబాబాద్
# డిఆర్‌డిఓపై సస్పెన్షన్ వేటు

*మహబూబాబాద్, ప్రభాతవార్త*



మహబూ బాబాద్ డిఆర్‌డిఓగా పని చేస్తున్న డి.పురుషోత్తంపై శనివారం సస్పెన్షన్ వేటు పడింది. గతంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విధులు నిర్వ హించిన సమయంలో ఆర్థిక, పరిపాలనా పరమైన అవకతవకలపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ప్రస్తుతం మహబూ బాబాద్ జిల్లాలో డిఆర్‌డివోగా విధులు నిర్వర్తిస్తున్న అతన్ని విధుల నుండి తొలగిస్తున్నట్లు పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ సుల్తానియా ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల 13న బదిలీపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి మహబూబాబాద్‌జిల్లా డిఆర్‌డిఓగా విధుల్లో చేరారు. ఈ మేరకు అతన్ని విధుల నుండి తొలగించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌కు ఉత్తర్వులు అందజేశారు.